www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
30.08.2024
సంపుటి:2 సంచిక:307

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

## కోర్టు అంటే లెక్క లేదా?

- తీర్పుపై నోటికొచ్చినట్టు మాట్లాడతారా?
- సీఎం స్థాయి వ్యక్తి ఇలాగేనా మాట్లాడేది?
- మాకు రాజకీయ ఉద్దేశ్యాలు ఏముంటాయి?
- కేవలం ఆత్మప్రబోధానుసారం తీర్పులు ఇస్తాం
- సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
దేశంలోనే అత్యున్నత న్యాయస్థానంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. సీఎం చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తప్పుబట్టింది. ఒక రాజ్యాంగ కార్యకర్త అయి ఉండి ఆ విధంగా మాట్లాడుతున్నారని ధర్మాసనం అభిప్రాయపడింది. ఎవరేం విమర్శించినా పట్టించుకోబోమని, తాము మాత్రం తమ మనస్సాక్షి ప్రకారం విధులు నిర్వహిస్తామని ధర్మాసనం వెల్లడించింది. రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరిపి తాము బెయిల్ ఇవ్వడం లేదా ఏవైనా ఉత్తర్వులు జారీ చేస్తున్నామా అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ పై జైలు నుంచి విడుదల కావడంపై స్పందించారు. ఈమెకు సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చిన



సంగతి తెలిసిందే. అయితే, కవిత విడుదలపై రేవంత్ రెడ్డి చిట్ చాట్ లో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పును విమర్శించేలా

..మిగతా 2 లో

## రేవంత్ చేసేది చీట్ చాట్
### రుణమాఫీపై పచ్చి అబద్ధాలు

- కావాలంటే ఏ ఊరికైనా వెళ్దాం
- రాహుల్ గాంధీ వస్తే నేనే స్వయంగా తీసుకెళ్తా
- కొందరికి మాఫీ చేసి అందరికీ చేశామంటూ డ్రామాలు
- రేవంత్ రెడ్డి గజదొంగలా వ్యవహరిస్తున్నారు
- సుప్రీంకోర్టు తీర్పును తప్పుబట్టడం నేరం
- వక్రబుద్ధి ఉంటే అన్ని వంకరగా కనిపిస్తాయి.
- ఓటుకు నోటు కేసులో రేవంత్ కు బెయిల్ బీజేపీ ఇచ్చిందా?
- మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్



రేవంత్ రెడ్డి చేసేది చిట్ చాట్ కాదు.. చీట్ ఛాట్ అని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. రేవంత్ ఢిల్లీలో చిట్ చాట్ చేస్తూ ఓల్డ్ సిటీ విద్యుత్ బకాయిలను ఆదానీకి అప్పగిస్తామని రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. అదే అసెంబ్లీలో తాము అడిగితే మేమెక్కడ అన్నామని అంటున్నారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇలా కాంగ్రెస్ నేతలు అబద్ధాలను, గోబెల్స్ ను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. హరీశ్ రావు కూడా విలేకరులతో చిట్ చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
"రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డి గజదొంగ. వంద శాతం రుణమాఫీ చేస్తామని మోసం చేశావు. మీ మంత్రులు, ఎమ్మెల్యేలు రుణమాఫీ జరగలేదని అంటున్నారు. రుణమాఫీ కాలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే అధికారులపై పేపర్లు విసిరేశారు. రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుందని తుమ్మల చెప్పారు. ఆగస్టు 15 లోగా ఎందుకు రుణమాఫీ చేయలేకపోయారు. నేను విసిరిన ఛాలెంజ్ అదే.

**రాహుల్ గాంధీని నేను తీసుకొస్తా**
ఢిల్లీలో రాహుల్ గాంధీని రేవంత్ రెడ్డి తప్పుదోవ పట్టిస్తున్నారు. రాహుల్ గాంధీ ఎప్పుడు హైదరాబాద్ వస్తారో చెప్పాలి. నేను ఎయిర్ పోర్టుకు వెళ్లి రాహుల్ గాంధీని రిసీవ్ చేసుకుని సీఎం స్వంత గ్రామానికి రుణమాఫీ అయిందో లేదో చెప్పడానికి తీసుకువెళ్తా. వ్యవసాయ శాఖా మంత్రి చెప్పినట్లు 20 లక్షల మందికి రుణమాఫీ కాలేదు. కేసీఆర్ ఆనవాళ్ళపై రేవంత్ రెడ్డి నిలబడ్డారు. సీఎం స్థాయిలో ఉండి సుప్రీంకోర్టు తీర్పును తప్పుబట్టడం నేరం. వక్రబుద్ధి

..మిగతా 2 లో



## కంగనాపై పీఎస్‌లో కేసు నమోదు
- రాహుల్ పై వ్యాఖ్యలపై మండిపడిన వీహెచ్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీపై ఎంపీ, బీజేపీ నేత కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు మండిపడ్డారు. ఈ మేరకు ఆయన కంగనాపై అంబర్‌పేట పోలీస్ స్టేషన్లో గురువారం ఫిర్యాదు చేశారు. కాగా.. రాహుల్ చెత్తగా మాట్లాడతారని, డ్రగ్స్ తీసుకుంటారని కంగనా ఆరోపించారు.ఈ వ్యాఖ్యలను ఖండించిన వీహెచ్... పాపులారిటీ కావడం కోసమే కంగనా ఇలాంటి వ్యాఖ్యలు చేశారన్నారు. ఆమె ఏదున్నా పార్లమెంట్ లో మాట్లాడాలని సూచించారు. రాహుల్‌కి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని.. రాహుల్‌తోపాటు బడుగు, బలహీన వర్గాల ప్రజలందరినీ ఆమె అవమానించిందని మండిపడ్డారు. హైదరాబాద్ మహానగరంలో చెరువులు ఇతర జలవనరుల పరిరక్షణే ధ్యేయంగా రేవంత్ సర్కార్ తీసుకువచ్చిన హైడ్రా వ్యవస్థ భేష్ అని వీహెచ్ పేర్కొన్నారు.

## రాహుల్ 3.0

- ఈ సారి భారత్ డోజో యాత్ర
- సురక్షిత భారతే లక్ష్యం
- ఇప్పటికే రెండు యాత్రలు సక్సెస్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీకి సంబంధించిన వీడియోను కాంగ్రెస్ పార్టీ విడుదల చేసింది. ఈ క్రమంలోనే ఇప్పటికే భారత్ జోడో యాత్రతో కన్యాకుమారి నుంచి కాశ్మీర్‌కు.. ఆ తర్వాత భారత్ జోడో న్యాయ్ యాత్ర పేరుతో ఇంఫాల్ నుంచి ప్రారంభమై ముంబైలో ముగిసింది. ఈ నేపథ్యంలోనే త్వరలోనే మరో యాత్ర చేపట్టాలని నిర్ణయించుకున్నట్లు రాహుల్ గాంధీ వెల్లడించారు. భారత్ డోజో యాత్ర పేరుతో ఇంకో యాత్రను ప్రారంభించనున్నట్లు ఈ సందర్భంగా రాహుల్ గాంధీ తెలిపారు. మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇచ్చే కేంద్రాలను డోజో అని పిలుస్తారు.తాజాగా నేషనల్ స్పోర్ట్స్ డే సం



దర్భంగా.. మార్షల్ ఆర్ట్స్‌కు సంబంధించిన వీడియోను కాంగ్రెస్ రిలీజ్ చేసింది. భారత్ జోడో యాత్ర, భారత్ జోడో న్యాయ్ యాత్ర సందర్భంగా వారు ఏర్పాటు చేసుకున్న క్యాంపుల వద్ద నిత్యం నిర్వహించిన

..మిగతా 2 లో



## నా ఇంటిని కూల్చేయండి

- బఫర్ జోన్ లో ఉందని తెలియక కొన్నా..!
- యజమాని ఆ విషయం దాచాడు
- రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
హైడ్రా నోటీసులపై సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి స్పందించారు. 2015లో అమర్ సొసైటీలో ఇంటిని కొనుగోలు చేశానని తెలిపారు. తనకు ఇల్లును అమ్మిన యజమాని అన్ని

..మిగతా 2 లో



## భారత అమ్ములపొదిలో మరో బ్రహ్మాస్త్రం

- ఐఎన్ఎస్ అరిఘాత్ అణు జలాంతర్గామి జాతికి అంకితం
- భారత రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**
భారత నౌకాదళం మరో మైలురాయిని చేరుకుంది. ఐఎన్ఎస్ అరిఘాత్ ను భారత రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ విశాఖ తీరంలో జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన ఈ అణుజలాంతర్గామిలో దేశీయంగా అభివృద్ధి చేసిన సాంకేతిక వ్యవస్థలు మన శక్తిసామర్థ్యాలకు, శాస్త్రజ్ఞుల ప్రతిభకు నిదర్శనమన్నారు. దేశ ప్రయోజనాలను కాపాడటంలో ఇది కీలక భూమిక పోషిస్తుందన్నారు. ఐఎన్ఎస్ అరిఘాత్ భారత నౌకాదళంలో చేరిన రెండో అణు జలాంతర్గామి కావడం విశేషం. ఇప్పటికే 'ఐఎన్ఎస్ అరిహంత్' తన సేవలు కొనసాగిస్తోంది. ఐఎన్ఎస్ అరిహంత్ మాదిరిగానే అరిఘాత్ నిర్మాణాన్ని కూడా తూర్పు నౌకాదళానికి చెందిన యుద్ధనౌకల స్థావరం విశాఖపట్నం నేవల్ డాక్‌యార్డులోని 'షిప్ బిల్డింగ్ సెంటర్'లో 2011 డిసెంబరులో చేపట్టారు. తొలిదశ నిర్మాణం తర్వాత 2017 నవంబరు 19న జలప్రవేశం చేయించారు. అనంతరం అంతర్గత విభాగాల పరికరాల బిగింపు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రాడార్ వ్యవస్థ, ఆయుధ సంపత్తిని సమకూర్చడం

..మిగతా 2 లో



## హైడ్రా పేరుతో డబ్బులు వసూలు చేస్తే క్షమించం
- సిఎం రేవంత్ రెడ్డి హెచ్చరిక

**విశాలభారతి, స్టేట్ బ్యూరో;** హైడ్రా పేరు చెప్పి కొందరు అవినీతికి పాల్పడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఇచ్చిన నోటీసులను అడ్డుపెట్టుకుని డబ్బులు అడుగుతున్నారని అన్నారు. అమాయకులను భయపెట్టి డబ్బు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. కొన్నిచోట్ల రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులపై ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. అక్రమంగా డబ్బు వసూలు చేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వసూళ్లకు పాల్పడే వారిపై దృష్టి పెట్టాలని ఏసీబీ, విజిలెన్స్ విభాగాలను సీఎం రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దరఖాస్తులను

..మిగతా 2 లో



## నల్లగొండను ఎడ్యుకేషన్ హబ్ గా మార్చడమే లక్ష్యం

- సెప్టెంబర్ 12న మెడికల్ కళాశాలను ప్రారంభిస్తాం
- బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను రాష్ట్రంలోనే ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దుతాం
- రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

..మిగతా 2 లో

## రంగనాథ్.. నువ్వు పోలీసువేనా?

- పొలిటికల్ లీడర్ వా..!
- ఆ ఇంటర్వ్యూలు ఏంటి?..ఆ బిల్డప్ ఏంటి?
- రాజకీయ నాయకుడిలా ఎందుకు ప్రవర్తిస్తున్నావు?
- ముఖ్యమంత్రి ఏమైనా టార్గెట్ ఇచ్చిండా?
- తర్వాత పదవి ఇస్తానని ఆశ పెట్టిండా?
- కేవలం ఓ వర్గం వాళ్ల నిర్మాణాలే ఎందుకు కూలుస్తున్నావు?
- ఒవైసీ బ్రదర్స్ కాలేజీ కూల్చే దమ్ము లేదా?
- బీజేఎల్పీ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఫైర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై బీజేపీ శాసన సభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియా సమావేశంలో మాట్లాడిన ఏలేటి... హైడ్రా కమిషనర్ రంగానాథ్ వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా తప్పుబట్టారు. రంగనాథ్ మీడియా ప్రమోషన్ కోసం పని చేస్తున్నారా.. లేక ఓ అజెండాతో పని చేస్తున్నారా.. అంటూ అనుమానం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో వెంకట్రామి రెడ్డికి కేసీఆర్ ఎమ్మెల్సీ ఇచ్చినట్లు.. ఇప్పుడు రంగనాథ్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఏమైనా టార్గెట్ ఇచ్చారా.. అని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఘాటుగా ప్రశ్నించారు.



రంగనాథ్ పోలీస్ అధికారి అనుకుంటున్నారా.. లేక రాజకీయ నాయకుడు అనుకుంటున్నారా.. అంటూ ఏలేటి ప్రశ్నించారు. తనను విమర్శించే ముందు ఆలోచించాల్సిందని

..మిగతా 2 లో



..మిగతా 2 లో

## కేసీఆర్ కలిసిన కవిత

- మంగళహారతి పట్టి ఘనస్వాగతం
- ఎమోషనల్ అయిన గులాబీ బాస్
- ఎర్రవల్లి ఫాంహౌస్‌కు వెళ్లి కలిసిన కవిత



## ఆరు గ్యారెంటీలు సైడ్ ట్రాక్

- అందుకే హైడ్రా దూకుడు
- అంతా నాటకం చేస్తున్న సర్కారు
- కేంద్రమంత్రి బండి సంజయ్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
హైడ్రా పేరుతో ఆరు గ్యారంటీలను పక్కదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. సిరిసిల్ల పట్టణంలో ఇటీవల మృతి చెందిన ఊరగొండ రాజు కుటుంబాన్ని కేంద్ర

..మిగతా 2 లో



# కేసీఆర్ కలిసిన కవిత

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

దిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్ పై విడుదలైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బుధవారం రోజున హైదరాబాద్ చేరుకున్న విషయం తెలిసిందే. ఇక గురువారం మధ్యాహ్నం ఆమె తన తండ్రి, మాజీ సీఎం కేసీఆర్ను కలిసేందుకు ఎర్రవల్లి ఫాంహౌస్‌కు వెళ్లారు. తన భర్త అనిల్, కుమారుడు ఆదిత్యతో పుట్టింటికి వచ్చిన కవితకు, ఎర్రవల్లి గ్రామస్థులు మంగళహారతి పట్టి ఘనస్వాగతం పలికారు. అనంతరం కేసీఆర్ పాదాలకు నమస్కరించి కవిత ఆశీర్వాదం తీసుకున్నారు. ఐదు నెలల తర్వాత కుమార్తెను చూసి కేసీఆర్ భావోద్వేగానికి గురయ్యారు. బిడ్డను ఆప్యాయంగా అక్కున చేర్చుకుని కేసీఆర్ ఆశీర్వదించారు. కవితను చూసి కేసీఆర్ ఆనందంతో ఉప్పొంగారు. తమ అధినేత సంతోషంలో భాగస్వామ్యులైన సిబ్బంది, కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. కేసీఆర్ ఆలింగనం చేసుకున్న ఫోటోను కవిత తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసారు. కవిత వెంట మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ పదిరోజుల పాటు పూర్తిగా విశ్రాంతి తీసుకోనున్నట్లు తెలిపారు. నేతలు, కార్యకర్తలు, అభిమానులు సహకరించాలని కోరారు.

# నల్లగొండను ఎడ్యుకేషన్ హబ్ గా మార్చడమే లక్ష్యం





**విశాల భారతి,స్టేట్ బ్యూరో:**

నల్లగొండను ఎడ్యుకేషన్ హబ్ గా మార్చడమే తన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని బొట్టుగూడలో రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించనున్న కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల నూతన భవనానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సమాజంలో ప్రభుత్వ పాఠశాల పట్ల చిన్నచూపు పోవాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు, నాణ్యమైన విద్య అందుతుందని స్పష్టం చేశారు.

నల్లగొండలోని బొట్టుగూడ పాఠశాలకు ఎంతో పేరు ప్రతిష్టలు ఉన్నాయని అన్నారు.1952లో ప్రారంభమైన ఈ పాఠశాలలో అనేకమంది మేధావులు, ఇంజనీర్లు, అధికారులు, డాక్టర్లు చదువుకున్నారని తెలిపారు.అలాంటి పాఠశాల అద్దె భవనంలో, ఇరుకు గదుల్లో నిర్వహించడం తనను కలిచివేసిందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రూ.3 కోట్లతో బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను నిర్మించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. రాబోయే ఆరు సంవత్సరాల కాలంలో తెలంగాణలోనే బొట్టుగూడ ఉన్నత పాఠశాలను చూసేందుకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే విధంగా పాఠశాల నిర్మాణాన్ని చేపడుతామని తెలిపారు. గతంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి జూనియర్ కళాశాలకు సైతం నూతన భవనం నిర్మించిన తర్వాత కళాశాల విద్యార్థుల సంఖ్య 3000కు పెరిగిందని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో అన్ని వసతులు కల్పిస్తే సహజంగానే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని అన్నారు. సమాజంలో ప్రభుత్వ పాఠశాలల పట్ల చిన్నచూపు ఉందని, ఇది రూపుమాపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రస్తుతం సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్న ఎంతోమంది ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే ఎక్కువగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు డీఎస్సీ ద్వారా ఎంపిక అవుతారని, అన్ని విద్యార్హతలు ఉంటాయని, ఈ విషయాన్ని మర్చిపోవద్దని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో బట్టి విధానం అమలు చేస్తారని చెప్పారు .జిల్లాలో 250 ఎకరాల్లో మహాత్మ గాంధీ యూనివర్సిటీని చేపట్టడం జరిగిందన్నారు.

**సెప్టెంబర్ 12న సీఎం చేతుల మీదుగా మెడికల్ కళాశాల ప్రారంభం**

సెప్టెంబర్ 12న నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. చదువుకున్న విద్యార్థుల నైపుణ్యాల అభివృద్ధికి గాను రాష్ట్రంలో 350 కోట్ల రూపాయలతో స్కిల్ యూనివర్సిటీని నిర్మించనున్నామని, దానికి ఇటీవలే శంకుస్థాపన చేయడం జరిగిందని, నల్గొండ జిల్లా కేంద్రంలో సైతం 20 కోట్ల రూపాయలతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను నిర్మిస్తున్నామన్నారు. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాబోయే పదవ తరగతి పరీక్షల్లో పదికి పది జిపిఎ సాధించాలని, 10:10 జిపిఎ సాధించిన వారికి తన సొంత ఖర్చులతో రూ. 50 వేలను బహుమతిగా ఇస్తానని, పదికి 9.7 జిపిఎ సాధించిన వారికి రూ.30 వేలు ,9.5 జిపిఎ సాధించిన వారికి రూ.20 వేల నగదును అందిస్తానని మంత్రి ప్రకటించారు. ఫిబ్రవరి లోపు పాఠశాల నిర్మాణాన్ని పూర్తిచేయాలని, రెండు రోజుల్లో పాఠశాల విద్యార్థులకు తన సొంత నిధుల ద్వారా బూట్లు అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులను దత్తత తీసుకొని పదికి పది జిపిఎ సాధించే విధంగా చూడాలని మంత్రి కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, డీఈఓ బిక్షపతి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, ప్రతిక్ ఫౌండేషన్ సీఈవో ఎం.వి. గోనారెడ్డి,పాఠశాల హెడ్ మాస్టర్ శంకరయ్య , కౌన్సిలర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# రేవంత్ చేసేది చీట్ చాట్

**మొదటిపేజీ తరువాయి**




ఉంటే అన్ని వంకరగా కనిపిస్తాయి. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి బెయిల్ బీజేపీ ఇస్తేనే వచ్చిందా? సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసింది. కవిత బెయిల్ విషయంలో న్యాయం, ధర్మం గెలిచింది. ఈడీ, సీబీఐపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సిసోడియాకు బెయిల్ వస్తే బీజేపీతో పోరాటం కవితకు బెయిల్ వస్తే బీజేపీతో లాలూచీనా? ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వ భూములు కొల్లగొట్టే కుట్ర జరుగుతోంది. సమయం వచ్చినప్పుడు అన్ని వివరాలు బయటపెడతాను. కందుకూరులో 385 ఎకరాలు సర్వే నంబర్ 9 లో ప్రభుత్వ భూమిని కొల్లగొట్టడానికి సర్వే చేస్తున్నారు. తుక్కుగూడలో 25 ఎకరాలు సర్వే నంబర్ 895 లో పేద రైతుల దగ్గర బినామీల పేరుతో తీసుకుంటున్నారు. ముచ్చర్లలో ప్రభుత్వంలో పెద్దలుగా చలామణీ అవుతున్న తమ్ముళ్ల పి.ఏ ల పేరు మీద భూములు కొంటున్నారు.

**రేవంత్ వల్లనే డీకే అరుణ గెలుపు**

రేవంత్ రెడ్డి దగ్గర ఉండి డి.కె.అరుణను గెలిపించారు. మోడీతో మాట్లాడుకొని వచ్చి తెలంగాణలో బీజేపీ ఎంపీలను రేవంత్ రెడ్డి గెలిపించారు. హైడ్రా విషయంలో అందరికీ ఒకటే రూల్ ఉండాలి. కాంగ్రెస్ పార్టీలో ఉన్న పట్నం మహేందర్ రెడ్డి,గుత్తా అమిత్ రెడ్డిని రేవంత్ రెడ్డి సస్పెండ్ చేయాలి. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చి స్థానికసంస్థల ఎన్నికలు జరపాలి. రాహుల్ గాంధీ ఆదానీ వద్దు అంటే రేవంత్ రెడ్డి అదానీ కావాలని అంటున్నారు. రుణమాఫీపై మేం రిపోర్ట్ ఇస్తే రేవంత్ రెడ్డి సీఎం పదవిలో ఉండి ఎందుకు?'' అని హరీశ్ రావు ప్రశ్నించారు.

# రాహుల్ 3.0

**మొదటిపేజీ తరువాయి**



ఈమార్షల్ ఆర్ట్స్‌కు సంబంధించిన వీడియోలను విడుదల చేశారు. జోడో యాత్ర సమయంలో తాము వేలాది కిలోమీటర్ల దూరం ప్రయాణించినట్లు తెలిపారు. ఆ సమయంలో తమ శిబిరాల వద్ద ప్రతి రోజు జివుజిట్సూ (బ్రెజిల్ మార్షల్ ఆర్ట్స్)ను ప్రాక్టీస్ చేసేవాళ్లమని తెలిపారు. ఫిట్‌గా ఉండేందుకు తాము ప్రారంభించిన ఈ మార్షల్ ఆర్ట్స్ కొన్ని రోజుల్లోనే అందరికీ చేరువైందని పేర్కొన్నారు. తాము రాత్రి పూట బస చేసిన ప్రాంతాల్లోని తోటి యాత్రికులు, యువ మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులను ఇది ఒకచోటకు చేర్చిందని రాహుల్ గాంధీ వెల్లడించారు. మెడిటేషన్, జివూజిట్సూ, అకిడో (జపాన్ మార్షల్ ఆర్ట్స్), అహింసా పద్ధతితో ఘర్షణను పరిష్కరించే పద్ధతులు కలిపిన ఈ మార్షల్ ఆర్ట్స్‌ను యువతకు పరిచయం చేయడమే లక్ష్యంగా వాటిని నిర్వహించినట్లు చెప్పారు. గొడవలు, ఘర్షణ వాతావరణాన్ని.. సామరస్యంగా మార్చి.. వారిలో విలువల్ని పెంపొందించాలని.. అదే విధంగా దయ, సురక్షితమైన సమాజం కోసం కావాల్సిన సాధనాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామనిని రాహుల్ ట్విట్ చేశారు.

# నా ఇంటిని కూల్చేయండి

**మొదటిపేజీ తరువాయి**

అనుమతులతోనే ఇంటిని నిర్మించారని చెప్పారు. కొనుగోలు చేసేటప్పుడు బఫర్ జోన్‌లో ఉందని యజమాని చెప్పలేదు. తన ఇల్లు బఫర్ జోన్‌లో ఉందని ఇప్పుడు తనకు నోటీసులు వచ్చాయి. నిబంధనల ప్రకారం లేకుంటే కూల్చేయొచ్చు. సమయం ఇస్తే ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోతాను అని తిరుపతి రెడ్డి స్పష్టం చేశారు. తిరుపతి రెడ్డి ఇంటికి హైడ్రా అధికారులు గురువారం నోటీసులు అంటించారు. మాదాపూర్‌లోని అమర్ కో ఆపరేటివ్ సొసైటీలో తిరుపతి రెడ్డి నివాసం ఉంటున్నారు. ఆ ఇల్లు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో నోటీసులు అంటించారు. మరోవైపు దుర్గం చెరువును అనుకుని ఉన్న కావూరి హిల్స్, నెక్టర్స్ కాలనీ, డాక్టర్స్ కాలనీ, అమర్ సొసైటీ వాసులకు కూడా నోటీసులు జారీ చేశారు. నెలలోపు అక్రమ నిర్మాణాలను కూల్చేయాలని నోటీసుల్లో హైడ్రా అధికారులు పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం లేకుంటే కూల్చేయవచ్చు. సమయం ఇస్తే ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోతా. భారాస నేతలు నన్ను లక్ష్యంగా చేసుకొని అమర్ సొసైటీ వాళ్లను ఇబ్బంది పెడుతున్నారు. నన్ను లక్ష్యంగా చేసుకోకపోతే మిగతా వాళ్లు ఇబ్బంది పడేవాళ్లు కాదు'' అని తిరుపతిరెడ్డి అన్నారు. తిరుపతిరెడ్డి ఇంటికి 'హైడ్రా' అధికారులు గురువారం నోటీసులు అంటించారు. మాదాపూర్‌లోని అమర్ కోఆపరేటివ్ సొసైటీలో ఆయన నివాసముంటున్నారు. ఆ ఇల్లు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో నోటీసులు అంటించారు. మరో వైపు దుర్గం చెరువును ఆనుకుని ఉన్న కావూరి హిల్స్, నెక్టర్స్ కాలనీ, డాక్టర్స్ కాలనీ, అమర్ సొసైటీ వాసులకు కూడా నోటీసులు జారీ చేశారు. నెలలోపు అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని నోటీసుల్లో హైడ్రా అధికారులు పేర్కొన్నారు.

# రంగనాథ్.. నువ్వు పోలీసువేనా?

**మొదటిపేజీ తరువాయి**



అభిప్రాయపడ్డారు. ప్రజాసేవపై మోజు ఉంటే.. ఖాకీ వదిలేసి.. ఖద్దర్ వేసుకోవాలంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. హైడ్రా పేరుతో వసూళ్లు జరుగుతున్నట్లుగా తన దృష్టికి వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి కూడా చెప్పారని గుర్తు చేశారు. దీనిని బట్టి హైడ్రా ఎలా నడుస్తుందో అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. సల్కం చెరువులోని ఒవైసీ భవనాల కూల్చివేతల విషయంలో విద్యార్థుల భవిష్యత్తు అంటూ రంగనాథ్ నీతులు చెబుతున్నారని.. మరి కేఎల్ఆర్ ఇనిస్టిట్యూషన్స్, పల్లా రాజేశ్వర్ రెడ్డికి సంబంధించిన విద్యాసంస్థలకు అలాంటివేమీ వర్తించవా అంటూ నిలదీశారు. ఒవైసీ భవనాల కూల్చివేతకు విద్యార్థులు, విద్యా సంవత్సరం అడ్డు వచ్చాయని చెబుతోన్న రంగనాథ్... ఇతర సంస్థల విషయంలో ఆ ఆలోచన ఎందుకు చేయడం లేదన్నారు. 365 రోజులు ఒవైసీ విద్యాసంస్థలు రన్ అవుతుంటే మీకు కూల్చేందుకు సమయం ఎలా చిక్కుతుందో చెప్పాలని నిలదీశారు. అలాంటప్పుడు.. ఎన్ కన్వెన్షన్ కూల్చివేత సమయంలో అడ్వాన్స్ ఇచ్చిన వారి పరిస్థితి ఏమిటో చెప్పాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వం కూల్చాలనుకున్న నిర్మాణాలను వెంటనే కూల్చేస్తున్నారని.. కానీ ప్రభుత్వ పెద్దల మిత్రుల కట్టడాలు కూల్చేందుకు మాత్రం సాకులు చెబుతున్నారని ఆరోపించారు. అక్బరుద్దీన్ ఒవైసీని ఉపముఖ్యమంత్రిగా చేస్తానని రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా చెప్పినట్టు ఏలేటి గుర్తు చేశారు. ఇప్పటికే అక్బరుద్దీన్ అనధికార ఉపముఖ్యమంత్రిగా ఉన్నారని.. ఒవైసీ భవంతులను కూల్చేందుకు ఈ ప్రభుత్వానికి దమ్మూ ధైర్యం లేదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు ఏలేటి. హిందువులు ఉన్న చోట హైడ్రా కూల్చివేతలు చేపడుతోందని.. మరి పాతబస్తీకి ఎందుకు వెళ్లడం లేదో చెప్పాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. పాతబస్తీకి వెళ్లే దమ్మూ ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదా.. లేదంటే పూర్తిగా ఒవైసీ కనుసన్నల్లో ఈ ప్రభుత్వం పని చేస్తోందా.. అనే అనుమానం కలుగుతోందన్నారు. గతంలో బీఆర్ఎస్ ఇలాగే మజ్లిస్ పార్టీతో దోస్తీ చేస్తే ప్రజలు బుద్ధి చెప్పారన్నారు.

# కోర్టు అంటే లెక్క లేదా?

**మొదటిపేజీ తరువాయి**



మాట్లాడారు. దీంతో సుప్రీంకోర్టు గురువారం ఓటుకు నోటు కేసు పిటిషన్ విచారణ సందర్భంగా రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఓటుకు నోటు కేసును మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరుతూ ఆ పిటిషన్ దాఖలైంది. జస్టిస్ గవాయి దీనిపై స్పందిస్తూ.. రేవంత్ రెడ్డి కవిత బెయిల్ విషయంలో చేసిన వ్యాఖ్యలను తప్పు బట్టారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తికి సుప్రీంకోర్టు పట్ల కనీస గౌరవంగా ఉండాలని సూచించారు. ఇలాంటి ప్రవర్తన కలిగిన వ్యక్తి ముఖ్యమంత్రి పదవిలో ఉన్నారు కాబట్టి.. ఓటుకు నోటు కేసు బదిలీని పిటిషనర్ కోరినట్టు వేరే రాష్ట్రానికి బదిలీ చేయమంటారా అని జస్టిస్ గవాయి ప్రశ్నించారు. రేవంత్ తరపున అడ్వొకేట్లుగా ముకుల్ రోహత్గీ, సిద్దార్థ్ లూత్రా ఉండగా.. మరోసారి ఇలా జరగబోదని వారు సుప్రీంకోర్టు ధర్మాసనానికి హామీ ఇచ్చారు. ఆ తర్వాత ఓటుకు నోటు కేసు పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా పడింది.



# హైడ్రా పేరుతో డబ్బులు వసూలు చేస్తే క్షమించం

**మొదటిపేజీ తరువాయి**

పరిశీలించి మండపాలకు ఉచిత విద్యుత్ అందించాలని అధికారులను ఆదేశించారు. ఇవాళ సచివాలయంలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి ప్రభుత్వానికి, నిర్వాహకులకు మధ్య సమన్వయం ఉండాలని, ఇందుకోసం అందరి సలహాలు, సూచనలు తీసుకునేందుకే ఈ సమావేశం నిర్వహిచామని సీఎం వెల్లడించారు. నగరంలో ఎక్కడ ఉత్సవాలు నిర్వహించాలన్నా పోలీసుల అనుమతి తప్పనిసరి అని సీఎం స్పష్టం చేశారు. చిత్తశుద్ధి, నిబద్ధతతో ఉత్సవాలు నిర్వహించేట్లు జాగ్రత్త తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జనానికి సంబంధించి ఉత్సవ నిర్వాహకుల నుంచి సహకారం అవసరమన్నారు. ప్రాంతాల వారీగా నిమజ్జనానికి సంబంధించి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రాంతాల వారీగా కోఆర్డినేషన్ కమిటీలను నియమించుకోవాలని స్పష్టం చేశారు. వీవీఐపీ సెక్యూరీపై ప్రత్యేక దృష్టి సారించాలని సెప్టెంబర్ 17 తెలంగాణకు చాలా కీలకమైందని ఆయన వ్యాఖ్యానించారు. సెప్టెంబర్17న జరిగే రాజకీయ, రాజకీయేతర కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని, హైదరాబాద్ బ్రాండ్‌ను మరింత పెంచేందుకు నిర్వాహకుల సహకరించాలన్నారు.



# భారత అమ్ములపొదిలో మరో బ్రహ్మాస్త్రం

**మొదటిపేజీ తరువాయి**

వంటి కీలక పనులన్నింటినీ పూర్తి చేశారు. సీ ట్రయల్స్ ప్రక్రియను పలు దఫాలుగా చేపట్టారు. ఈ ఐఎన్ఎస్ అణు జలాంతర్గామి పొడవు 111.6 మీటర్లు, వెడల్పు 11 మీటర్లు. డ్రాఫ్ట్ (లోతు) 9.5 మీటర్లు. ఈ సబ్మెరీన్ సముద్ర ఉపరితలంలో గంటకు 12 15 నాటికల్ మైళ్లు (22 కి.మీ నుంచి 28 కి.మీ) వేగంతో పయనిస్తుంది. అదే సముద్ర జలాల్లో అయితే 24 నాటికల్ మైళ్ల వేగంతో వెళుతుంది. ఈ అణు జలాంతర్గామిలో సోనార్ కమ్యూనికేషన్ వ్యవస్థ, సాగరిక క్షిపణులు సహా, రేడియేషన్ బయటకు రాకుండా భద్రతా ఏర్పాట్లు కూడా ఉన్నాయి. ఐఎన్ఎస్ అరిహంత్ 'స్ఫూర్తితో 'ఐఎన్ఎస్ అరిఘాత్ 'ను భారత నౌకాదళం నిర్మించింది. శత్రుదేశాల్లోని సైనిక స్థావరాలు, అణువిద్యుత్ కేంద్రాలు, సమాచార వ్యవస్థలను ధ్వంసం చేసే స్ట్రాటజిక్ క్షిపణులను నీటి అడుగు నుంచి ప్రయోగించే సామర్థ్యంతో ఈ అణు జలాంతర్గామిని రూపొందించింది. వాస్తవానికి ఇండియన్ నేవీలోని తొలి అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ చక్రను రష్యా నుంచి లీజుకు తీసుకోవడం జరిగింది. 2018 నుంచి ఐఎన్ఎస్ అరిహంత్ ఇండియన్ నేవీకి పూర్తిస్థాయి సేవలు అందిస్తోంది. ఇప్పుడు దానికి మించిన శక్తి కలిగిన ఐఎన్ఎస్ అరిఘాత్‌ను ఇండియన్ నేవీ రూపొందించింది.

ఐఎన్ఎస్ అరిహంత్‌లో 750 కి.మీ. దూరంలోని లక్ష్యాన్ని ఛేదించగలిగే కె15 క్షిపణులు ఉంటాయి. అరిఘాత్‌లో దానికి నాలుగు రెట్లు అంటే 3,500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని ఛేదించగల నాలుగు కే4 సబ్‌మెరైన్ లాంచ్డ్ బాలిస్టిక్ క్షిపణులు లేదా స్ట్రాటజిక్ అణువార్‌హెడ్లను మోసుకెళ్లగల 12 కే15 ఎస్ఎల్‌బీఎంలను అమర్చవచ్చు. ఈ జలాంతర్గామి నుంచి క్షిపణిని బంగాళాఖాతం ఉత్తర భాగం నుంచి ప్రయోగిస్తే చైనా రాజధాని బీజింగ్ కూడా దీని పరిధిలోకి వస్తుంది. ఈ సిరీస్‌లోని మూడో అణు జలాంతర్గామి 'ఐఎన్ఎస్ అర్ధిమాన్' వచ్చే ఏడాది నేవీకి అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తోంది.



# జూనియర్ అసిస్టెంట్ కారుణ్య నియామకాలు చేపట్టాలి

**- టిఎన్జీవో కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ఎం హుస్సేనీ**

**విశాలభారతి,హైదరాబాద్:** జిల్లా పరిషత్ లలో కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పించుటకై జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాల పై 2016 సంవత్సరం నుంచి దరఖాస్తు చేసుకొని ఉన్నవారికి గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఉద్యోగాలు రాలేదని టీఎన్జీవోస్ నాయకులు ఆరోపించారు. తామ డిగ్రీ, పీజీ చదువులు పూర్తి చేసుకొని గత ఎనిమిదేళ్లుగా కుటుంబానికి భారంగా బతకూలీడుస్తున్నామని మాకు వివిధ కార్యాలయాలలో కారుణ్య నియామకాలకు కల్పిస్తూ అవకాశం కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా టిఎన్జీవో కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ఎం హుస్సేనీ ముజిబ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లకు నాంపల్లి టీఎన్జీవోస్ కార్యాలయంలో విజ్ఞాపన్న పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బి భాగ్య,ఆర్ నాగమణి,ఎస్ భారత్, కే సంతోష్, ఎన్ రాహుల్, పీ విజయ రెడ్డి, ఎన్ శ్రీకృష్ణ, పి శ్రీ కుమార్, బి కిరణ్ కుమార్, మీరాజ్ హాయ్, రామకృష్ణ, బి రమేష్, ఎం సాయి కృష్ణ, ఆర్ శ్రీకాంత్, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు సైడ్ ట్రాక్

**మొదటిపేజీ తరువాయి**

మంత్రి పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ''నేత కార్మికుల కరెంట్ బిల్లుల విషయంలో గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం మోసం చేశాయి. నేత కార్మికులకు 50శాతం సబ్సిడీ ఇస్తామని చెప్పి రెండు పార్టీలు మాట తప్పాయి. ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇస్తే మాపై నిందలు మోపుతున్నారు. నేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి లేఖ రాస్తా. ఎన్ కన్వెన్షన్‌ను కూల్చేసి తెలంగాణ ప్రజలకు సినిమా చూపిస్తున్నారు. పెద్దోళ్లను కొట్టి చిన్నోళ్లకు ఇవ్వాలి. తెలిసి తెలీక కొందరు ఇళ్లు కట్టుకున్నారు.. వాటిని కూల్చేస్తే ఎలా? జన్వాడ ఫామ్‌హౌస్ మీద డ్రోన్ ఎగరేసి జైలుకెళ్లిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. సకలం చెరువులో కట్టిన కట్టడాలను ఎందుకు కూల్చడం లేదు. రైతు రుణమాఫీ రూ.47వేల కోట్లు చేస్తామని చెప్పి.. రూ.17వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారు'' అని బండి సంజయ్ అన్నారు.

# రోగుల నుండి ఇష్టారీతిన ఫీజులు వసూలు చేయొద్దు

- తప్పనిసరి అయితే తప్ప గర్భిణీలకు సిజేరియన్ చేయొద్దు

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి, విశాల భారతి::** డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధి లక్షణాలతో రోగులు ప్రైవేట్ ఆసుపత్రికి వస్తే తప్పకుండా రక్త నమూనాలను ఎలిజా పరీక్షలకు పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జిల్లాలో డెంగ్యూ కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో గురువారం ఉదయం వనపర్తి పట్టణంలోని సుధా నర్సింగ్ హోమ్, సృష్టి హాస్పిటల్ ను కలక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.

ఆసుపత్రిలో డెంగ్యూ, మలేరియా వ్యాధులతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని కలిసి మాట్లాడారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది, ఎంత చార్జి వసూలు చేస్తున్నారు అనే వివరాలతో పాటు సీజనల్ వ్యాధి అనుమానిత రోగుల నుండి రక్త నమూనా సేకరించి ఎలిజా పరీక్షలకు తప్పనిసరిగా పంపించాలని ప్రైవేట్ డాక్టర్లను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల నుండి ఇష్టారీతిన ఫీజులు వసూలు చేయవద్దని చికిత్సకు ఎంత చార్జి తీసుకుంటారో సూచిక బోర్డు పెట్టాలని సూచించారు. గర్భిణీలు ప్రసవానికి వస్తే సిజేరియన్ కాకుండా సాధారణ ప్రసవాలు జరిగే విధంగ చూడాలన్నారు. తప్పనిసరి అయితే తప్ప సిజేరియన్ చేయొద్దని సూచించారు. ఇప్పటివరకు జరిగిన ప్రసవాల రిజిస్టరు పరిశీలించారు. సెల్లార్ ను కేవలం వాహనాల పార్కింగ్ కు మాత్రమే ఉపయోగించాలని ఇతర అవసరాలకు ఉపయోగిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సృష్టి హాస్పిటల్ లోని సెల్లార్ లో ఎక్సరే గది ఉండటం, ఆక్సిజన్ సిలిండర్లు, ఇతరత్రా సామాన్లు ఉండటం గమనించిన కలక్టర్ మున్సిపల్ ఇంజనీరును పిలిపించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి:**
వసతి గృహంలో ఉండే విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గురువారం జంగిడిపురం ఎస్సీ ప్రిమెట్రిక్ బాయ్స్ హాస్టల్ ను సందర్శించిన కలెక్టర్ వసతి గృహంలో విద్యార్థులకు ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. డైనింగ్ హాల్, ఇతర మౌలిక సదుపాయాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ఎస్సి కార్పొరేషన్ ఈ.డి నుషితను ఆదేశించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని వార్డెన్ ను ఆదేశించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి, ఎస్సి కార్పొరేషన్ ఈ.డి నుషిత, వైద్యులు తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు



## ఝాన్సీ రెడ్డికి ఘన స్వాగతం పలికిన శ్రీరాములు

**దేవరుప్పుల విశాల భారతి** విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి విచ్చేసిన నియోజకవర్గ ఇన్చార్జీ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డికి హైదరాబాదులోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల నాయకులు తోటకూరి పాండు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు,నైన్మెన్ కమిటీ సభ్యులు దావెర అనిల్ కుమార్,రెడ్డి రాజుల రమేష్,యాకన్న, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు గనుపాక ప్రదీప్,సాత్విక్, అశోక్, వెంకన్న, పులిగిల్ల సోమనర్సయ్య, ఎల్లయ్య, నీలారపు చిన్న వెంకన్న, వట్టిపల్లి దశరథ, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**దేవరుప్పుల విశాల భారతి** దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగిన భారత హాకీ మాంత్రికుడు శ్రీ ధ్యాన్ చంద్ జయంతి గురువారం అని, ఆయన స్ఫూర్తితో మన క్రీడాకారులంతా విశ్వవేదికలపై భారత ఖ్యాతిని చాటారని తెలిపారు. అదేవిధంగా శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాల ఆవరణంలో హాకీ క్రీడను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు నల్లా శ్రీరాములు,రిటైర్డ్ హెడ్మాస్టర్,జాతీయ క్రీడాకారుడు పిట్టల సోమయ్య,సురంజన్ రెడ్డి,జక్కుల గంగరాజు ,ఇనుముల నాగరాజు,పాఠశాల ప్రిన్సిపల్ తోటకూరి స్వప్న, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## సైబర్ నేరస్తుల ముఠా అరెస్ట్

- థర్డ్ పార్టీ యాప్స్ తో మోసపోయిన 250 మంది బాధితులు
- యాప్స్ ద్వారా 20 లక్షల డబ్బులు కాజేసిన నేరగాళ్లు
- సాంకేతిక పరిజ్ఞానంతో చేదించిన వనపర్తి పోలీసులు

**వనపర్తి, విశాల భారతి::** సైబర్ నేరాలకు పాల్పడుతున్న థర్డ్ పార్టీ యాప్స్ ద్వారా అమాయకులను మోసం చేసిన అంతరాష్ట్ర సైబర్ ముఠాను జిల్లా పోలీసులు ఛేదించి ఆరు మందిని రిమాండ్ కు తరలించారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కేసుకు సంబంధించిన వివరాలు నేరస్తులను రిమాండ్ కు తరలిస్తున్నట్లు వెల్లడించారు. వివరాల్లోకెళ్తే వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలో కుమ్మరి రాజు ముద్ర , విశ్వకర్మ లోన్ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నాడు. అయితే అప్లికేషన్ ఫామ్స్ అంతా సైబర్ నేరగాల్లు స్వీకరించుకొని పీఎం విశ్వకర్మ లోన్ శాంక్షన్ అయినందున డబ్బులు పంపించాలని మెసేజ్ పంపగా అతను నిజంగా నమ్మి రెండు విడుదలుగా 12 వేల రూపాయలు పంపాడు. మరల పంపాలని సైబర్ నేరగాళ్ల ఒత్తిడి తేవడంతో అనుమానం వచ్చి కొత్తకోట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టారు. కేసులో అసలైన సూత్రధారులు ఎవరని తెలుసుకోగా వనపర్తి జిల్లా కేంద్రంలో ఓ ఇంట్లో కిరాయి ఉంటున్న నర్సింగ్ నాయక్ నీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇంచార్జ్ షికా గోయల్ ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కేసును లోతుగా దర్యాప్తు చేపట్టి సైబర్ నేరస్కారం గుర్తించి ఎనిమిది మందిని అరెస్టు చేసే ఆరు మందిని రిమాండ్ కు తరలించారు. అందులో ఇద్దరు మైనర్ కూడా ఉన్నారని జిల్లా ఎస్పీ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సైబర్ నెరగాళ్ల అంచనా దాదాపు 1000 నుంచి 2000 వరకు ఫోన్ కాల్స్ ద్వారా మోసగించాలని చూస్తారని, పోలీసు అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవడంతో 250 మంది బాధితులను గుర్తించారన్నారు. సైబర్ ముఠా 20 లక్షల రూపాయలు కాజేసినట్లు తెలిపారు. సైబర్ నేరగాళ్లు నుంచి 26 ఫోన్లు, 22 వివిధ కంపెనీల సిమ్ములు, ఐదు బైకులు వాటి విలువ 4 లక్షల 15000 ఉంటుందని అంచనా వేశారు. నగదు 85000 స్వాధీన పరుచుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. జిల్లాలో మతపరమైన విద్వేషాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ సెలక్షన్స్

**సూర్యాపేట, విశాలభారతి** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చెస్ సెలక్షన్స్ సెప్టెంబర్ 1న నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి, గండూరి కృపాకర్, ఎల్ సతీష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ సెలక్షన్ పోటీలు అండర్ 9, 11, 15 బాల, బాలికలకు స్థానిక (టి.టి.డి )కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో సెలక్షన్ అయిన వారిని హైదరాబాదులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా చదరంగం క్రీడాకారులు ఉపయోగించుకోవాలని వారు కోరారు. వివరాలకు ఎల్ సతీష్ కుమార్ కార్యదర్శి, ఫోన్ నెం. 9394753343 సంప్రదించాలని తెలిపారు.





## మహిళలను వేధింపులకు గురి చేస్తే శిక్షలు తప్పవు

- మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన సదస్సు
- నందిపేట్ ఎస్ ఐ హరిబాబు

**ఆర్మూర్, విశాల భారతి** మహిళలకు షీ టీం అభయంగా ఉంటుందని నందిపేట్ ఎస్ ఐ హరిబాబు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో శ్రీ సాయి జూనియర్, డిగ్రీ కళాశాలలో షిటీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థినిలు ఉద్యోగినిలు మహిళల పట్ల అపరిచితులు అసభ్యంగా ప్రవర్తిస్తే నేరం రుజువైన సందర్భంలో చట్టరీత్యా కఠినమైన శిక్షలు అనుభవించవలసి వస్తుందని అన్నారు. ఈవ్ టీజింగ్ కి గురయ్యే వారు సమాచారం ఇస్తే రక్షణ కల్పిస్తామన్నారు. షిటిం నెంబర్ 87126 59795కు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు సబ్ డివిజన్ షి టీం కానిస్టేబుల్ విగ్నేష్,సుమతి, శ్రీనివాసులు ,కళాశాల డైరెక్టర్ నాగ సురేష్ , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు స్ఫూర్తిగా మేజర్ ధ్యాన్ చంద్

**వనపర్తి, విశాల భారతి::** హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ ను క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం జాతీయ క్రీడల దినోత్సవాన్ని పురస్కరించుకుని వనపర్తి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలోని హాకీ స్టేడియంలో ఉద్యోగుల స్నేహపూర్వక క్రీడలను ఏర్పాటు చేయగా కలక్టర్ క్రికెట్ బ్యాట్ తో ఆడి క్రీడలు ప్రారంభించారు. వరుసగా మూడు సార్లు ఒలంపిక్ లో భారత దేశానికి బంగారు పతకం గెలవడంతో ప్రధాన భూమిక పోషించిన హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినం అయిన ఆగష్టు 29న కేంద్ర ప్రభుత్వం జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రతి సంవత్సరం జరుపుకుంటుంది అని అన్నారు. అందులో భాగంగా వనపర్తి జిల్లాలో యువజన క్రీడా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగుల క్రీడా పోటీలను నిర్వహిస్తుంది. వాలీబాల్, క్రికెట్, చేస్, తాడు లాగుడు పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలక్టర్ ముందుగా మేజర్ ధ్యాన్ చంద్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ ను క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకోవాలని, పట్టుదల, మొక్కవోని ఆత్మవిశ్వాసం అలవర్చుకోవాలని తెలుపుతూ పోటీలో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా యూత్ వెల్ఫేర్ అధికారి సుధీర్ రెడ్డి, ఎస్సి సంక్షేమ శాఖ అధికారి మల్లికార్జున్, వ్యాయామ ఉపాధ్యాయుడు సురేందర్ రెడ్డి క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థ ఎన్నికలపై కసరత్తు

**వనపర్తి, విశాల భారతి::** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పంచాయతీరాజ్ అధికారిని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి. పార్థసారథి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పంచాయతి అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఓటరు జాబితా, పోలింగ్ స్టేషన్లు, ఎన్నికల సిబ్బందిని పకడ్బందీగా ఏర్పాటు చేసుకుంటే ఎన్నికలు సజావుగా నిర్వహించుకోవచ్చని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సూచించారు. రిజర్వేషన్ల కేటాయింపు పూర్తి అవ్వగానే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని అందువల్ల అందుకు అవసరమైన కసరత్తు పకడ్బందీగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్లను సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పంచాయతీ రాజ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అసెంబ్లీ ఓటరు జాబితా గ్రామ పంచాయతీల వారీగా, వార్డుల వారీగా తప్పులు లేని ఓటర్ల జాబితా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఇందుకు ముందుగా మ్యాపింగ్ చేసుకొని గ్రామంలోని ఓటర్లు అందరూ వారి వార్డుల వారీగా ఉండేవిధంగా చేసుకోవాలన్నారు. పంచాయతీ సెక్రటరీ, బి.ఎల్.ఒ ల సహకారంతో జాబితా సిద్ధం చేయాలని, పోలింగ్ స్టేషన్లను గుర్తించి వాటికి అవసరమైన మౌలిక వసతులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సిబ్బంది, ఎన్నికల నిర్వహణలో జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందించడం జరుగుతుందనీ, ఎన్నికలను నిష్పాక్షికంగా సజావుగా పూర్తి చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ డిపిఓ రమణ మూర్తి, జడ్పి సీఈఓ యాదయ్య, పిడి డిఆర్డిఏ పి. ఉమాదేవి, డి ఎల్.పి ఓ రఘునాథ్, డిప్యూటీ సీఈఓ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

**మంచిర్యాల విశాల భారతి**
రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జిల్లా తాళ్ళ గురిజాల పోలీస్ స్టేషన్ పరిధి బుగ్గ గుట్ట సమీపం లోని మామిడి తోటలో రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు మంచిర్యాల టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజ్ కుమార్, ఎస్ఐ లచ్చన్న, సిబ్బందితో కలిసి పేకాట స్థావరం పైన రైడ్ చేసి 8 మంది వ్యక్తులు, 19,100 రూపాయల నగదు, ఎనిమిది మొబైల్ ఫోన్లు, ఏడు బైక్ లు, పేక ముక్కలు పట్టుకోవడం జరిగింది. పట్టుబడ్డ నిందితులో తొంగల వెంకటేష్, చింతల రాజేందర్, ఉపేందర్, ఎం.డి హకీం, ఉస్మాన్, మాచర్ల గట్టయ్య, నాగనవేని నరేష్, శ్రీనివాస్ ఉన్నారు. పట్టుబడ్డ వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న నగదు, బైక్ లు, సెల్ ఫోన్లు, పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం తాళ్ల గురజాల పోలీస్ స్టేషన్ ఎస్ఐ కి అప్పగించడం జరిగింది.



## కేంద్ర పథకాలను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలి

- సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి
- బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

**కల్వకుర్తి, విశాల భారతి**కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి అమలు పరుస్తున్న పథకాలను కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరేలా చూడాలని బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అన్నారు. గురువారం ఊరుకొండ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు ఓర్సు ఆంజనేయులు అధ్యక్షతన సభ్యత్వ నమోదు వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చల జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక సభ్యత్వాలు కలిగిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని.. ఈసారి కూడా అత్యధిక సభ్యత్వంలో నమోదు చేసి ప్రపంచంలో నెంబర్ వన్ స్థానంలో కొనసాగేలా చూడాలని కార్యకర్తలకు పిలుపుని...



## బాధితులకు సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి, విశాల భారతి::** వివిధ కారణాల ఆరోగ్య రిత్యా ఎంతో ఇబ్బందులు పడుతూ ప్రాణాలను కాపాడేందుకు అప్పులు సప్పులు చేసిన అభాగ్యలకు ఎంతగానో అండగా నిలిచే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎంతగానో దోహదపడతాయని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. గురువారం తన నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేశారు. నియోజకవర్గం పరిధిలో 27 మందికి చిక్కులు పంపిణీ చేసి 12 లక్షల రూపాయలకు సంబంధించిన చక్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాపాలన ప్రభుత్వం అపన్న హస్తంగా నిలుస్తుందన్నారు. బాధితులకు కాంగ్రెస్ సర్కార్ ఎప్పుడు తోడుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, మైనార్టీ నాయకులు ఎండి బాబా, కిరణ్ కుమార్, రాగి వేణు, నందిమల్ల యాదయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

**మునుగోడు విశాల భారతి** మండల కేంద్రంలోని ముత్యాలమ్మ బోనాల పండుగ గురువారం జరిగింది. ఇందులో మాజీ ఎంపీటీసీ బొడ్డు శ్రావణి నాగరాజుగౌడ్ బోనం ఎత్తుకొని మునుగోడు ప్రజలకు శుభాంక్షలు తెలిపారు. మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు చంద్రమౌళి, పాలకూరి పరమేష్, పాలకూరి లక్ష్మయ్య, మాధగోని కిరణ్, వేముల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు



# త్వరితగతిన అభివృద్ధి పనులను చేపట్టాలి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్ష సమావేశం

**పటాన్ చెరు,విశాలభారతి:**పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని మూడు జీహెచ్ఎంసీ డివిజన్ లలో అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను సూచించారు. గురువారం పటాన్ చెరు క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అభివృద్ధి పనుల పైన సమీక్ష సమావేశం నిర్వహించారు. పటాన్ చెరు, రామచంద్రాపురం, భారతీనగర్ డివిజన్ లలో టెండర్లు పూర్తయిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే, అధికారులకు ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా, పనులు చేయించాలని తెలిపారు. డివిజన్ల పరిధిలో ఉన్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులను తొందరగా చేపట్టాలని అన్నారు. ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే సమస్యను పరిష్కరిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీనగర్, రామచంద్రాపురం కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ ఉపేందర్, డిప్యూటీ కమిషనర్ సురేష్, సంబంధిత శాఖల ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.







# జిహెచ్ఎంసి అనుమతుల ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలి

- ఎల్బీనగర్ సర్కిల్ ఏసిపి ప్రతాప్
- హస్తినాపురం డివిజన్లో పలు అక్రమ నిర్మాణాలను కూల్చి వేసిన జిహెచ్ఎంసి సిబ్బంది

**ఎల్బీనగర్ ,విశాలభారతి:** జిహెచ్ఎంసి ఎల్బీనగర్ సర్కిల్ పట్టణ ప్రణాళిక అధికారులు హస్తినాపురం డివిజన్ లో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాలను గురువారం కూల్చివేశారు. పలు ఫిర్యాదులతో పట్టణ ప్రణాళిక ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేసినట్లు సర్కిల్ 4 టౌన్ ప్లానింగ్ ఏసీపి ప్రతాప్ తెలిపారు. జిహెచ్ఎంసి నుండి పొందిన అనుమతుల ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని ఎల్బీనగర్ సర్కిల్ ఏసిపి ప్రతాప్ తెలిపారు. అక్రమ నిర్మాణాలను ఉపేక్షించబోమని అన్నారు. డివిజన్ లో అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిశీలిస్తున్నామని తమ దృష్టికి వచ్చిన అనుమతి లేని నిర్మాణాలపై చర్యలు ఉంటాయని చెప్పారు. కూల్చివేతలలో ఎల్బీనగర్ సర్కిల్ ఏసిపి ప్రతాప్ , టౌన్ ప్లానింగ్ సిబ్బంది జ్ఞానేశ్వర్ తదితరులు ఉన్నారు.





# సిఐటియు తోనే కార్మికులకు రక్షణ

- చారిత్రాత్మక ఒప్పందాలు సిఐటియు తోనే సాధ్యం
- తోషిబాలో భారీ మెజారిటీతో గెలిపించండి
- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్

**పటాన్ చెరు,విశాలభారతి:**సిఐటియుతోనే కార్మికులకు పూర్తి రక్షణ ఉంటుందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే మల్లికార్జున్ అన్నారు. మండలంలోని ఇస్నాపూర్ చౌరస్తాలో గల శివరంజని ఫంక్షన్ హాల్ లో జరిగిన తోషిబా పరిశ్రమ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. మల్లికార్జున్ మాట్లాడుతూ కార్మికుల రక్షణ సిఐటియు ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. కార్మిక చట్టాలు అమలు చేయడం ఒక సిఐటియుకే సాధ్యమన్నారు. సెప్టెంబర్ 11న తోషిబా పరిశ్రమలో జరగనున్న ఎన్నికల్లో చుక్క గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్మికుల పక్షాన నిలబడుతు అనేక పరిశ్రమలలో చారితత్మకమైన వేతన ఒప్పందలు సిఐటియుకే సాధ్యమవుతున్నాయని చెప్పారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే రాజయ్య, పి. పాండురంగా రెడ్డి, యూనియన్ సెక్రెటరీ అనంతరావు, స నాయకులు శాంతారావు, శ్రీనివాసరెడ్డి, తిరుపతి, శ్రీధర్, శ్రీనివాస్, బంగార్ రాజు, లోకేష్, వెంకటేశ్వరరావు, యుగేందర్, కార్మికులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి
- పటాన్ చెరు, రామచంద్రాపురంలో మేయర్ పర్యటన

**పటాన్ చెరు,విశాలభారతి:**రానున్న వినాయక చవితి సందర్భంగా గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. గురువారం పటాన్ చెరు, రామచంద్రాపురం డివిజన్లలో మేయర్ విజయలక్ష్మి స్థానిక కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, బురుగడ్డ పుష్పనగేష్, అధికారులతో కలిసి పర్యటించారు. పటాన్ చెరు సాకి చెరువు, రామచంద్రాపురంలోని రాయసముద్రం, స్థానిక చెరువులను ఆమె పరిశీలించారు. రానున్న వినాయక చవితి సందర్భంగా వినాయక నిమజ్జనం కోసం ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. చెరువులలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించాలని, పిచ్చి మొక్కలు, ముళ్ళపొదలను తొలగించాలని మేయర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిసి సురేష్, ఎస్ఎస్ వెంకటేశ్వర్లు, లా అండ్ ఆర్డర్ సిఐ జగన్నాథ్, ఎస్ఐ శశికాంత్ రెడ్డి, అన్ని విభాగాల జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.



# పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో క్రీడదినోత్సవ వేడుకలు

- చీఫ్ గెస్ట్ గా అర్జున అవార్డు గ్రహీత అనుప్ యామ




**ఘట్కేసర్ ,విశాలభారతి:**కీసరలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ లో జరిగిన అంతర్జాతీయ క్రీడా దినోత్సవం వేడుకల్లో అర్జున అవార్డు గ్రహీత అనూప్ యామ చీఫ్ గెస్టుగా రావడం ఎంతో సంతోషంగా ఉందని తన విలువైన సమయాన్ని కేటాయించి ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆటలు ఆరోగ్యంతోపాటు శారీరక, మానసిక వికాసానికి తోడ్పడతాయి అని జీవితంలో గెలుపోటములను నేర్పిస్తాయి వాటిని తట్టుకొని విజయం వైపు పరుగులు తీయడానికి ఎంతో ఉపయోగపడతాయంటూ ఆయన చెప్పిన వ్యాఖ్యలు పిల్లందరికి స్ఫూర్తిదాయకం. ఈ సందర్భంగా విద్యతోపాటుగా క్రీడలను కూడా ప్రోత్సహించడంలో మా పాఠశాల యొక్క నిబద్ధతకు నిదర్శనం. క్రీడా బృందం పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్, కీసర అని అన్నారు.



# భక్తులకు ఆటంకాలు కలగకుండా అధికారులే చూసుకోవాలి

cఎమ్మెల్యే మాధవరం

- రంగధాముని చెరువు వద్ద 7 క్రేన్లను ఏర్పాటు చేస్తున్నాం

**కూకట్ పల్లి, విశాలభారతి:**వచ్చేనెల 7న జరగనున్న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న వినాయక చవితి ఉత్సవాలలో ప్రజలకు భక్తులకు కావాల్సిన మౌలిక వసతుల గురించి జిహెచ్ఎంసి, ఎలక్ట్రిసిటీ అధికారులతో, పోలీస్ అధికారులు, ట్రాఫిక్ అధికారులతో, ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వినాయక చవితి ఉత్సవాలలో రంగధాముని చెరువు వద్ద 7 క్రేన్లను ఏర్పాటు చేస్తున్నామని, అదేవిధంగా భక్తులకు ప్రజలకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా జిహెచ్ఎంసి అధికారులు శానిటేషన్, ఎలక్ట్రిసిటీ, వాటర్ వర్క్స్ అధికారులు పోలీసు అధికారులతో మాట్లాడుతూ గత సంవత్సరం ఉత్సవాలలో అన్ని విభాగాల వారు పనిచేయడం వల్ల ఎలాంటి ఆటంకాలు జరగలేదని.. రాబోయే వినాయక చవితి ఉత్సవాలలో ఎలక్ట్రిసిటీ అధికారులు రంగదాముని చెరువు వద్ద ఎలాంటి ఆటంకాలు కలగకుండా లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ట్రాఫిక్ పోలీసులకు భక్తులు విగ్రహాలు నిమర్జనానికి వచ్చే సమయంలో భక్తులకు వాహనాలను పార్కింగ్ చేయడం కొరకు ప్రైవేటు స్థల యజమానులతో మాట్లాడి పార్కింగ్ కావాల్సిన స్థలాన్ని ఇప్పించే ప్రయత్నం చేస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. శానిటేషన్ అధికారులు ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రతి రోజు శానిటేషన్ పర్యవేక్షణ చేయాలని అదేవిధంగా మొదటి రోజు నుండే ఆరోగ్య శాఖ సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సబిహా గౌసుద్దీన్, మహేందర్, జిహెచ్ఎంసి అధికారులు, పోలీస్ అధికారులు ఎలక్ట్రిసిటీ అధికారులు, ఆర్టీసీ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జేఎల్ ప్రమోషన్స్ కల్పించాలి

- పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి
- ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్

**పటాన్ చెరు,విశాలభారతి**మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జేఎల్ ప్రమోషన్లు కల్పించాలని ఎస్టియు సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్ డిమాండ్ చేశారు. స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ రామచంద్రపురం మండల శాఖ అధ్యక్షులు జి. ప్రకాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈదుల నాగులపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొల్లూరు, జిల్లా పరిషత్ పాఠశాల వెలిమల, తెలంగాణ మోడల్ స్కూల్, ప్రాథమిక పాఠశాల నాగులపల్లి, ప్రాథమిక పాఠశాల కొల్లూరు తండా, పాఠశాల కొల్లూరు, ప్రాథమిక పాఠశాల సందు గూడెం, వెలిముల తండా ప్రాథమిక పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులకు సభ్యత్వాలను అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాస రాథోడ్ మాట్లాడుతూ... ఎస్టీయూ సంఘం 1947లో ఆవిర్భవించి ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతొందని, గతంలో ఎనిమిది మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీలను కలిగి విలువైన సేవలు అందించిన సంఘమని తెలిపారు. జిల్లాలో ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాటం చేస్తు, విద్య పరిరక్షణకై తమ సంఘం పాటు పడుతుందన్నారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం ఎస్టియు అని అన్నారు. కార్యక్రమంలో జిన్నారం మండల అధ్యక్షులు గోపాల్, గెజిటెడ్ హెడ్మాస్టర్ పోచయ్య, మహిళా నాయకులు సారా మమత, రామారావు, సరియా, పుష్పలత, ఉషశ్రీ, పుష్పలత, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# గానుగుమర్లతండాలో.. తీజ్ మార్

- గానుగుమర్ల తండాలో అంబరానంటిన తీజ్ సంబరాలు
- ఆకట్టుకున్న యువతుల నృత్యాలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజలు

**విశాలభారతి,అమనగల్లు:**డప్పు చప్పుళ్లు, ఆటపాటలు, వివిద సాంప్రదాయ నృత్యాలు..అ తండాలో ఎక్కడ చూసినా ఒకటే సందడి అది తీజ్ సంబరాలు.. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం గానుగుమర్లతండాలో గురువారం చిన్నాపెద్దా బేధాలు లేకుండా అందరూ తీజ్ పండుగ ఉత్సవాల సంబరాలు జరిగాయి. ప్రకృతి దేవతను ఆరాధిస్తూ.. మొలకల వేడుకను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పెళ్ళికాని యువతులు మట్టిలో విత్తనాలు నాటి, భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజుల పాటూ పూజించి నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు చేశారు. తొమ్మిది రోజుల తర్వాత మొలకెత్తిన విత్తనాలను చేతితో తలపైన ఎత్తుకొని, ఊరేగింపుగా డప్పుచప్పుళ్లతో నృత్యాలు చేస్తూ..తీజ్ సంబరాలు జరుపుకున్నారు. ఈ ఆధునిక కాలంలో కూడా వారి ఆచారాలను మరువకుండా పద్ధతిగా పాటిస్తూ.. ఆదర్శంగా నిలుస్తున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బారసా రాష్ట్ర నాయకుడు ఆర్. ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. కడ్తాల్ మండలంలో గిరిజన తండాలు. తరాలు మారుతున్నా వారి ఆచారాలను మాత్రం తూచా తప్పకుండా పాటిస్తు తండాలలో ఉంటున్న కుటుంబాల పిల్లలు ఉద్యోగ రీత్యా వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడినప్పటికీ... తీజ్ పండుగ వచ్చిందంటే మాత్రం వారివారి స్వస్థలాలకు చేరుకుని కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, జడ్పిటిసిలు దశరథ్ నాయక్, ఉప్పల వెంకటేష్, విజిత రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి లక్పతి నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మాజీ సర్పంచులు హంస్య మొత్యా నాయక్, లక్ష్మీ నర్సింహారెడ్డి, నాయకులు హన్మ నాయక్, బీక్యా నాయక్, సేవ్య నాయక్, భాస్కర్ రెడ్డి, వీరయ్య, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# ఓయూలో డిమాండ్ డే నిరసన

- తమ సమస్యలు పరిష్కరించాలి.
- ఓయూ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ యూనియన్లు

**సికింద్రాబాద్, విశాలభారతి :**తమ డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఏఐయుఇసి, తెలంగాణ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపుమేరకు ఉస్మానియా యూనివర్సిటీలోని పరిపాలన భవనం వద్ద ఎన్జీవోస్ స్టాఫ్ అసోసియేషన్, టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ డే పేరుతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఓయూ ఎన్జీవోస్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు తక్షణమే రెగ్యులర్ వీసీలను నియమించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న డీఏ, నూతన పిఆర్ సి ని అమలు చేయాలని కోరారు. యూనివర్సిటీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆరోగ్య కార్డులను జారీ చేయాలన్నారు. యూనివర్సిటీలలో 2001 నుంచి 2004 వరకు నియమితులైన ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీం , 2004 సెప్టెంబర్ తరువాత నియమితులైన ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో పాటు సిపిఎస్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ యూనివర్సిటీ సమస్యలను యూనివర్సిటీలను గాలికి వదిలేసి కనీసం 10 ఏళ్లలో ఒక్కసారి కూడా ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించలేదని అన్నారు. కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి తప్పకుండా ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించి తమ సమస్యలను వినాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎన్జీవోస్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. జ్ఞానేశ్వర్, జనరల్ సెక్రటరీ ఏ.రవి, టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.ఎస్. నాగరాజా రావు, జనరల్ సెక్రెటరీ ఎస్. విజయ్ కుమార్, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు టి.శివ శంకర్, జనరల్ సెక్రటరీ అక్బర్ బేగ్ తోపాటు మూడు యూనియన్ నాయకులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




# సొంతూరికి అంబులెన్స్ వితరణ

**బాల్కొండ, విశాల భారతి** సొంతూరికి శనిగరం వంశస్థులు అంబులెన్స్ను వితరణ చేశారు. గురువారం భీమ్‌గల్ మండలం ముచ్కూర్ గ్రామంలో గల ప్రభుత్వ ఆసుపత్రికి శనిగరం నవీన్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అంబులెన్సిని విరాళంగా అందించారు. అత్యవసర ఆరోగ్య సేవల నిమిత్తం అంబులెన్స్ ని విరాళంగా అందిస్తున్నామని,గ్రామ ప్రజలకు తమ వంతుగా సహాయం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# తాటాకు చప్పుళ్ళకు భయపడం

- దేన్నైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాం
- కల్వకుర్తి బీఆర్ఎస్ నాయకులు

**కల్వకుర్తి విశాల భారతి** అక్రమ ముఠాకు భయపడం.. అవినీతి అక్రమాలు, భూకబ్జాలు చేసే ముఠా నాయకుల బెదిరింపు తాటాకు చప్పుళ్ళకు భయపడే వారు ఎవ్వరూ లేరని బీఆరెస్ నాయకులు అన్నారు. కల్వకుర్తిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అనుచర వర్గంగా పేర్కొంటున్న వారంతా గతంలో ఇతర నేతల వద్ద పనిచేసిన వారేనని అయితే వారి వెంట ఏళ్లకు ఏళ్లు పనిచేసి అవినీతి అక్రమాలకు పాల్పడి భారీగా వ్యక్తిగత సుప్రయోజనాలు పొంది ప్రస్తుతం ఆ నేతలపై విమర్శలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మార్చడం జరిగిందని అర్హత లేని వారు కార్యాలయంలో ప్రెస్మీట్లు పెట్టి ఇతర పార్టీలను విమర్శించడం ఏంటని వారు ప్రశ్నించారు. ఇలాంటి అక్రమార్కుల వల్ల ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి చెడ్డ పేరు వచ్చే ప్రమాదం ఉందని వీరితో ఎమ్మెల్యే జాగ్రత్తగా ఉండాలని వారు హితవు పలికారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కాలువ పనులకు సంబంధించి దివంగత మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి రూ.6 కోట్ల రూపాయలు కమిషన్ తీసుకున్నారని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు విమర్శలు చేశారని అయితే కిష్టారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అచ్చంపేట ఎమ్మెల్యేగా డాక్టర్ వంశీకృష్ణ, కొల్లాపూర్ ఎమ్మెల్యేగా జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎమ్మెల్యేగా చిన్నారెడ్డి తదితరులు ఉన్నారని వారు ఎంత కమిషన్ తీసుకున్నారో తేల్చాలని సూచించారు. తీసుకున్న కమిషన్ను వారి నుంచి వసూలు చేస్తే మా నేత డబ్బు తీసుకున్నారని ఆరోపిస్తున్న నేపథ్యంలో ఎడ్మ కిష్టారెడ్డి కి సంబంధించిన ఆరు కోట్ల రూపాయలను చందాలు వసూలు చేసైనా చెల్లిస్తామని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో కల్వకుర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు సూర్య ప్రకాష్ రావు, భోజిరెడ్డి, సైదులు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, నాయకులు నూనె శ్రీను, ఖాదర్, తాహిర్ అలీ, శివ, ఖాదర్, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.





# చెరువుల కబ్జాలపై ప్రభుత్వం మరో ముందడుగు

- దుర్గం చెరువు ఎఫ్టిఎల్ లోని నిర్మాణాలకు నోటీసులు

**శేరిలింగంపల్లి విశాల భారతి** చెరువుల కబ్జాలపై రాష్ట్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. చెరువుకు, కుంటలు నాలాల పరిరక్షణకు మరో ముందడుగు వేసింది. అందులో భాగంగా దుర్గం చెరువు పరిరక్షణ కోసం చర్యలకు ఉపక్రమించింది. దుర్గం చెరువు ఎఫ్టీఎల్ లో ఉన్న నెక్టర్స్ కాలనీ,డాక్టర్స్ కాలనీ, కావూరీ హిల్స్, అమర్ సొసైటీ నివాసితులకు శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చారు.ఈ మేరకు పలు ఇళ్లకు నోటీసులను అంటించారు అధికారులు.వీరికి నెల రోజుల గడువు ఇస్తూ ఎఫ్టిఎల్ లో ఆక్రమించి కట్టిన నిర్మాణాలను స్వచ్ఛందంగా కూల్చివేయాలని స్పష్టం చేశారు.ఒక్కరోజే ఈ నాలుగు కాలనీల్లోని వందల ఇళ్లు, వాణిజ్య సముదాయాలకు వాల్టా చట్టంలోని సెక్షన్ 23(1) కింద నోటీసులు ఇచ్చారు. లేని పక్షంలో తామే కూల్చివేతలు చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు.దీంతో దుర్గం చెరువు పరిసర కాలనీలో ఇప్పుడు నోటీసుల అంశం సర్వత్రా చర్చనీయాంశమైంది.

# ప్రేమోన్మాది ఘాతుకం

- ప్రేమించిన యువతిపై కత్తితో దాడి
- అక్కడికక్కడే మృతి చెందిన యువతి



దీపన తమంగ్ (ఫైల్ ఫోటో)

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**మహిళలపై ఒకవైపు హత్యాచారాలు, మరోవైపు ప్రేమోన్మాది దాడులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. కొంతమంది ప్రేమ పేరిట దాడులు, మోసాలు, హింసాత్మక చర్యలు పాల్పడుతున్నారు.కొన్నాళ్లు ప్రేమించడడం లేదా వెంటపడడం చేస్తున్నారు. ఆ తర్వాత ప్రేమ వికటించినా తిరస్కరించిన హింసాత్మక దాడులకు తెగబడడం పెరిగిపోతుంది. మరికొంతమంది ప్రేమించమని వెంట పడుతున్నారు. ప్రేమను ఒప్పుకుంటే మృగంలా మారి దాడులకు తెగబడుతున్నారు. ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. తాజాగా. హైదరాబాద్‌లో మరో దారుణం చోటుచేసుకుంది. గచ్చిబౌలి పరిధిలో ఉన్న గోపన్‌పల్లి తండాలో రాత్రి ప్రేమించిన యువతిని ఓ ఉన్మాది అతికిరాతంగా పొడిచి చంపేశాడు. బెంగాల్‌కు చెందిన దీపనను కర్ణాటకకు చెందిన రాకేశ్ కూరగాయల కత్తితో పొడిచి ఈ దారుణానికి పాల్పడ్డాడు. ఈ సమయంలో అడ్డొచ్చినా ఆమె స్నేహితులపై కూడా దాడి చేశాడు. దీంతో పలువురికి గాయాలయ్యాయి. అనంతరం ఆత్మహత్య చేసేకునేందుకు కనకమామిడి వద్ద విద్యుత్ స్తంభం ఎక్కి హల్‌చల్ చేశాడు.ఈ ఘటనపై స్థానికుల సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన దీపన తమాంగ్(25) బతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చింది. గచ్చిబౌలి స్టేషన్ పరిధిలోని గోపన్‌పల్లి తండా సమీపంలో తన స్నేహితులతో కలిసి నివాసం ఉంటుంది. అలాగే నల్లగండ్ల అపర్ణలో బ్యూటీషియన్‌గా పనిచేస్తుంది. ఇటీవల ఆమెకు కర్ణాటక బీదర్ ప్రాంతానికి చెందిన రాకేశ్‌తో పరిచయం ఏర్పడింది. అతడు మాదాపూర్‌లోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో నివాసం ఉంటున్నాడు. అప్పుడప్పుడు కలుస్తుండడంతో ఇద్దరి పరిచయం కాస్త ప్రేమగా మారింది. తర్వాత వారిద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో దూరంగా ఉంటున్నాడు. అయితే రాకేష్ మాత్రం తనను పెళ్లి చేసుకోవాలని దీపన వెంట తిరుగుతూ వేధింపులకు గురిచేస్తున్నాడు. ఆమె మాత్రం పెళ్లికి నిరాకరిస్తూ ఉంది. ఈ క్రమంలోనే బుధవారం రాత్రి ఆమె ఉంటున్న ఇంటికి వెళ్లిన రాకేష్.. మరోసారి పెళ్లి ప్రస్తావనను తీసుకొచ్చాడు. ఈ విషయంపై ఇద్దరి మధ్య గొడవ చోటు చేసుకుంది. రాకేష్ వెంటనే కోపంతో అక్కడ ఉన్న కూరగాయల కత్తితో దీపనపై కిరాతంగా దాడి చేసి పొడిచాడు.వెంటనే ఆమె స్నేహితులు రాకేష్‌ను అడ్డుకునేందుకు ప్రయత్నించారు.కానీ ఆవేశంతో ఉన్న రాకేష్ వారిపై కూడా దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో అక్కడ ఉన్న అందరూ గాయపడ్డారు. కానీ దీపనపై విచక్షణారహితంగా దాడి చేయడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. తర్వాత అక్కడి నుంచి పారిపోయి మొయినాబాద్ సమీపంలోని కనక మామిడి వద్ద కరెంట్ స్తంభం ఎక్కడానికి ప్రయత్నించగా.. కరెంట్ షాక్ తగలడంతో గాయాలయ్యాయి.ఈ దాడిలో గాయపడిన దీపన స్నేహితులను ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అలాగే గాయపడిన రాకేష్‌ను కనకమామిడిలోని ఓ ఆస్పత్రికి తరలించారు. అయితే ఏడాదికాలంగా రాకేష్ ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం దీనికి సంబంధించిన వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.



రక్తపు మడుగులో పడి ఉన్న యువతి

# గణేష్ పండుగ ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- మేయర్ గద్వాల విజయలక్ష్మి
- శేరిలింగంపల్లిలో చెరువుల పరిశీలన




**శేరి లింగంపల్లి, విశాలభారతి:**గణేష్ పండుగ నవరాత్రి ఉత్సవాలతో పాటు నిమజ్జనానికి అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ అన్నారు. ఇందుకు సంబంధించి ముందస్తు పటిష్ట ప్రణాళికలతో ముందుకు సాగాలని, ఎటువంటి పొరపాట్లు, అసౌకర్యాలకు తావు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.శేరిలింగంపల్లి జోన్ పరిధిలో మేయర్ విజయలక్ష్మీ గురువారం సుడిగాలి పర్యటన చేపట్టారు.ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి సహా పలు విభాగాలకు చెందిన అధికారులతో కలిసి మల్కం చెరువు,గోపి చెరువు,నల్లగండ్ల చెరువు,రాయసముద్రం చెరువు,సాకి చెరువు,గంగారం చెరువు,గౌతమ్ బేబీ పాండ్, కడియం కుంట, దుర్గం చెరువుతోపాటు ప్రధాన, అంతర్గత రహదారులను మేయర్ పర్యటనలో పరిశీలించారు .ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ వచ్చేనెల జరగనున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఆయా విభాగాల నడుమ ఎటువంటి సమన్వయ లోపం లేకుండా ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా పారిశుధ్య నిర్వహణను అత్యంత పకడ్బందీగా చేపట్టాలన్నారు. వినాయక ప్రతిమల నిమజ్జనానికి బేబీ పాండ్లకు సిద్ధం చేయాలని,వాటిల్లో పేరుకుపోయిన వ్యర్థాలను ముందస్తుగా తొలగించి సంసిద్ధం చేయాలని సూచించారు.శోభాయాత్రలు జరిగే ప్రాంతాలలో రహదారులను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని, పాండ్ల వద్ద విద్యుత్ దీపాలు,సానిటేషన్ సహా అనుబంధ అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు.చెరువుల పరిరక్షణకు సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయాలని, డెంగ్యూ కేసులు గుర్తించ బడిన ప్రాంతాలలో నివారణ చర్యలు చేపట్టాలని ఎంటమాలజీ విభాగాన్ని మేయర్ ఆదేశించారు. ఖాజాగూడ రహదారి విస్తరణలో ఆస్తులు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని సూచించారు.సీఎస్ఆర్ కింద పచ్చదనం,పార్కుల నిర్వహణకు చర్యలు వేగవంతం చేయాలని మేయర్ తెలిపారు. జోన్‌లో పారిశుద్ధ్యం మెరుగుకు నూతనంగా చేపడుతున్న చర్యలను జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి మేయర్ విజయలక్ష్మీకి వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీలు,ఇంజినీరింగ్, పారిశుద్ధ్యం,పట్టణ ప్రణాళిక, ఎంటమాలజీ విభాగాలతో పాటు ఆయా డివిజన్‌ల కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్,గంగాధర్‌రెడ్డి, రాగం నాగేందర్‌యాదవ్, పుష్పనగేష్‌యాదవ్, మంజులరెడ్డి,పూజిత,హమీద్ పటేల్ ఉన్నారు.



# చిరంజీవి హాస్పిటల్స్‌ను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**కూకట్ పల్లి, విశాలభారతి:**రోడ్డు నెంబర్ 1లో చిరంజీవి హాస్పిటల్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అందరికి ఆధునిక వైద్యం అందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు వైద్యం ఎంతో ఖరీదైనదని, పేదలకి సైతం ఆధునిక వైద్యసేవలు అందించాలని, డాక్టర్లు ప్రాణదాతలతో సమానమని, రోగిని ప్రేమతో ఆదరించాలని పిలుపునిచ్చారు. నేడు హైదరాబాద్ అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, ప్రపంచ పటం లోనే హైదరాబాద్ కు ఒక ప్రత్యేక స్థానం ఉందని, విద్య, వైజ్ఞానిక, టెక్నాలజీ, వైద్య రంగాలలో విశేషంగా పురోగమిస్తుందని డాక్టర్లను ప్రశంసించారు. వాస్కులర్ వైద్యంలో దేశంలోనే తమ హాస్పిటల్ ఎంతో విశేషంగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకుందని ఉప ముఖ్యమంత్రి పిలుపు మేరకు తమ వంతు పేదలకు సైతం ఆధునిక వైద్యసేవలు అందిస్తామని హాస్పిటల్ ఛైర్మన్, ప్రఖ్యాత వాస్కులర్ సర్జన్ డా. కె. సంజీవ రావు తెలిపారు. తమ హాస్పిటల్ నందు అన్ని రకాల అత్యాధునిక వైద్య సౌకర్యాలు, లేటెస్ట్ పరికరాలు, అంతర్జాతీయ క్యాత్ ల్యాబ్ ను ప్రవేశపెట్టామని, వాస్కులర్ లో అత్యాధునిక వైద్య చికిత్సలు అన్నిటికి తమ వద్ద వైద్య సేవలు లభిస్తాయని, విదేశాలలో లభ్యమయ్యే లేజర్ చికిత్సలు తమ వద్ద అందుబాటులో లభిస్తాయని తెలిపారు. చిరంజీవి హాస్పిటల్ నందు పూర్తిస్థాయి వైద్యసేవలు లభించటమే కాకుండా విశేష అనుభవం గడించిన నిపుణులచే జనరల్ మెడిసిన్, గైనకాలజి, ఆర్థోపెడిక్, జాయింట్ రిప్లేసెమెంట్స్, స్కిన్ కాస్మొటిక్ వైద్య సేవలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కిన్ స్పెషలిస్ట్ డా. శిల్ప పొన్నాడ, ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డా. వంశి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు, సినిమా నటులు, దర్శకులు, వ్యాపారవేత్తలు, నగర ప్రముఖులు పాల్గొని డాక్టర్లకు అభినందనలు తెలిపారు.



# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- జర్నలిస్ట్ కాలనీలో వీధి దీపాలు, మిషన్ భగీరథ కనెక్షన్ ప్రారంభం

**పటాన్ చెరు,విశాలభారతి:**జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు మండల పరిధిలోని పోచారం గ్రామంలో గల జర్నలిస్ట్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వీధి దీపాలు, మిషన్ భగీరథ మంచినీటి కనెక్షన్లను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్న జర్నలిస్టులకు సంక్షేమ పథకాల అమలులోనూ ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామీణ నీటి పారుదల శాఖ డీఈ శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఏఈ మణికంఠ, జర్నలిస్టులు పాల్గొన్నారు.





# ఘనంగా మల్లన్న స్వామివారి బోనాలు

**ఇబ్రహీంపట్నం , విశాలభారతి:**యాచారం మండలంలోని గాండ్ల గూడ గ్రామంలో శ్రీమల్లిఖార్జున స్వామి బోనాలు, కల్యాణం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో తరలివచ్చి శ్రీ మల్లికార్జున స్వామి సమేత అమ్మవార్లకు నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బోనాల ఊరేగింపులో శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బర్ల శ్రీశైలం , గంగల శేఖర్ , లింగం , జంగయ్య, రమేష్ , గణేష్ పాల్గొన్నారు..



# స్నేహితుని మరణ వార్తతో కన్నీటి పర్యంతమైన మిత్రులు

**దేవరుప్పుల విశాల భారతి** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన జోగు శ్రీకాంత్ సన్నాఫ్ మైసయ్య గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి మరణించగా అతని ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రులు అతని మరణ వార్త తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళి వారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కన్నీటి పర్ంతమయ్యారు. తోటకూరి మహేష్ ,లోడంగి రాజు, లోడంగి నరేష్ , పగ్రెపాటి అనిల్ ,బొడ్డు అశోక్, తోటకూరి సంతోష్, బబ్బూరి భూపాలు , లోడంగి నరేష్, జోగు మధు కడియం నరేష్, ఉప్పుల అనిల్ ఉప్పుల కిరణ్ , లోడంగి రాజు తోటకూరి కృష్ణ , శివరాత్రి స్వామి,పసుల రాజు, తదితరులు వెళ్లారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం అవ్వాలి

- ఈ నెల 21 న తుది ఓటరు జాబిత
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, అధికారులకు దిశానిర్దేశం



**ఇబ్రహీంపట్నం , విశాలభారతి:**స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సమాయత్తం కావాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి జిల్లా కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, జెడ్పీ సీఈఓలు, డీపీఓలు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి మాట్లాడుతూ, వచ్చే నాలుగైదు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ముందుగా మూడు దశలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని, అనంతరం ఎంపీటీసీ, జెడ్పిటీసీ ఎన్నికలు, చివరగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై పకడ్బందీగా దృష్టిని కేంద్రీకరించాలని, జిల్లా ఎన్నికల అధికారులైన కలెక్టర్లు ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షణ జరపాలని సూచించారు. శాసన సభ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, పార్టీలకు అతీతంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు సున్నితత్వంతో కూడుకుని ఉంటాయని, ఏమాత్రం అజాగ్రత్తకు తావివ్వకుండా, ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ హితవు పలికారు. ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వంటి ప్రక్రియలను తక్షణమే చేపట్టి నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ 6న ఓటరు జాబితా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువరించి అభ్యంతరాలు స్వీకరించాలని, సెప్టెంబర్ 21 న తుది ఓటరు జాబితాను వెలువరించాల్సి ఉంటుందన్నారు. తుది ఓటరు జాబితాను వెలువరించడానికి ముందే క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, ఏవైనా మార్పులు, చేర్పులకు సంబంధించిన అభ్యర్థనలు వస్తే వాటిని పరిశీలించి ఓటరు జాబితాలో చేర్చే అధికారం కేవలం ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. ఏ చిన్న పొరపాటుకు కూడా ఆస్కారం లేకుండా ప్రతీ దశలోనూ జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యానికి తావివ్వకూడదని జాగ్రత్తలు సూచించారు. పంచాయతీరాజ్ చట్టం 2018 తోపాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలపై పూర్తి అవగాహన ఏర్పరచుకోవాలని, ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఉన్న ఓటరు జాబితాను గ్రామ పంచాయతీల వారీగా రూపొందించుకోవాలని, అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి గల్లంతు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై చర్చించాలని అన్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో, పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఎన్నికల కమిషనర్ పార్థసారథి సూచించారు.

**ఎంపీడీవో లు మండలంలో క్షేత్రస్థాయిలో సందర్శించాలి**

ఎంపిడిఓలు తమతమ మండలాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి వాటి స్థితిగతులను పరిశీలించేలా చూడాలన్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రం పరిధిలో 600 వరకు ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఓటర్ల సంఖ్య 650 దాటితే అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. ఒక వార్డులోని ఓటరుకు మరో వార్డులో ఓటు హక్కు ఉండకుండా జాగ్రత్త వహించాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్ల ఓటు ఒకేచోట ఉండేలా ఓటరు జాబితాను నిశితంగా పరిశీలించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ప్రతిఒక్కరు తమతమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, అలసత్వాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని కమిషనర్ స్పష్టం చేశారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర ఎన్నికల సామాగ్రిని సమకూర్చుకోవాలని, ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన పోలింగ్ సిబ్బందిని గుర్తించి, వారికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని, ర్యాండమైజెషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలలో విధులను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా పంచాయతీ కార్యాలయాలతో పాటు మండల స్థాయిలోనూ ప్రత్యేకంగా ఎలక్షన్ సెల్ లను నెలకొల్పి, ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించేలా చూడాలని ఎన్నికల కమిషనర్ సూచించారు.

**ఎన్నికలకు సర్వం సిద్ధం చేస్తాం**
**- జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్**

ఎన్నికల కమిషనర్ సూచనలను పాటిస్తూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలపై పూర్తి అవగాహనతో సర్వం సిద్ధం చేస్తామని తెలిపారు. ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వంటి ప్రక్రియలను తక్షణమే చేపట్టి నిర్ణీత గడువులోపు పూర్తి చేస్తామని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన పోలింగ్ సిబ్బందిని గుర్తించి, వారికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని, ర్యాండమైజెషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలలో విధులను కేటాయించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ అధికారి సురేష్ మోహన్, ఆర్డీఓ లు అనంత రెడ్డి, సూరజ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పిఓడబ్ల్యు రాష్ట్ర 7 వ మహాసభలను జయప్రదం చేయండి

- **పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సుజాత**

**నూతనకల్, విశాలభారతి:** ప్రగతిశీల మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర ఏడోవ మహాసభలు నెల 31, సెప్టెంబర్ 1, 2న హైదరాబాదులో నిర్వహించ నున్నట్లు దీనికి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని పి ఓ డబ్ల్యు సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సుజాత పిలుపునిచ్చారు. నూతనకల్ మండల కేంద్రం నందు మహాసభలను జయప్రదం చేయాలంటూ కరపత్రం ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఓడబ్ల్యు సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సుజాత పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మూడోదఫా అధికారులకు వచ్చాక కార్పొరేట్ అనుకూల విధానాలను చాలా స్పీడుగా అమలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను ధ్వంసం చేస్తూ, ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్మేస్తున్నారని అందులో భాగంగానే బొగ్గు గనులను వేలం పాటలు నిర్వహించారని అన్నారు. బిజెపి ప్రభుత్వ హాయంలో మహిళలపై దాడులు, హింస అరికట్టడంలో వెనకబడ్డారని విమర్శించారు. రోజురోజుకు ప్రేమ పేరుతో విద్యార్థులపై, మహిళలపై హత్యాకాండలు కొనసాగుతున్నాయని దీనిపై పోరాటాలు నిర్వహించాలని అన్నారు. మహిళల కోసం కోసం అనేక చట్టాలు చేసిన ఉపయోగ లేకుండా పోతున్నాయని దుయ్యబట్టారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించాలని భవిష్యత్తు మహిళా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర 7వ మహాసభలు హైదరాబాదులో ఈనెల 31న బహిరంగ సభ, సెప్టెంబర్ 1,2న ప్రతినిధుల సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) జిల్లా నాయకులు డి. ఆమనీ, జి. కావ్య, కనకం వెంకటమ్మ,ఆకుల పుష్ప, నకరేకంటి బిందు, ఉడుగుల సుత్తి, యశోద ,తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

**తొర్రూరు, విశాలభారతి:** విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు అవసరమని, వాటిపట్ల ఆసక్తి పెంచుకుని అరిపిరాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం బీవీ రావు ఆకాంక్షించారు.జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని హరిపిరాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఖో ఖో, కబడ్డీ, టగ్ ఆఫ్ వార్ తదితర క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో హెచ్ఎం బీవీ రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యం వెలికి తీయడం కోసం ఆటల పోటీలు నిర్వహించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు తమకు నచ్చినక్రీడలో ఆసక్తి పెంచుకుని ప్రావీణ్యం పొందితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సా హం ఇస్తుందన్నారు. విద్యా ప్రమాణాలు పెంపొందించడం కోసం కృషి చేస్తున్నామన్నారు. పాఠశాల స్థాయి నుంచి క్రీడల్లో ప్రోత్సహిస్తే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని ఆ దిశగా పీఈటీలు కృషి చేయాలన్నారు. గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఎం. రవి , స్టాఫ్ సెక్రటరీ కొరివి సుధాకరాచారి, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజు, పాఠశాల ఉపాధ్యాయులు మధుకర్, రాజేశ్వర్, నారాయణ, కుమార్ , తస్లీమా సుల్తానా సంపత్ కుమార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## కొరకల్ గ్రామంలో ఆరోగ్య పరీక్షలు

- **జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
- **పేరూరు డాక్టర్ రహిల్**

**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్రంలోని పేరూరు ఆరోగ్య కేంద్రం పరిధిలో కొరకల్ గ్రామంలో డాక్టర్ రహిల్ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. గ్రామంలోని జ్వరాలతో బాధపడుతున్న రోగులను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని. జ్వరం వచ్చిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకొని ప్రభుత్వ వైద్య అధికారి సలహా మేరకు మందులు వాడాలని, ప్రజలకు అవగాహన కల్పించారు. 52 మందికి రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పేరూరు ఆరోగ్య కేంద్ర అధికారి డాక్టర్ రహిల్, హెల్త్ అసిస్టెంట్ శ్రీను, ఏఎన్ఎం శారద మరియు హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేటలో ముగిసిన పవిత్రోత్సవములు

- **108 కలశములతో అభిషేకము**



**సూర్యాపేట, విశాలభారతి** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న పవిత్రోత్సవములు గురువారంతో ముగిశాయి. ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యుల ఆధ్వర్యంలో యాగశాలలో మహా పూర్ణాహుతి నిర్వహించిన అర్చక బృందం సంకర్షణ ఆచార్యులు, శ్రీహరి ఆచార్యులు, ఫణికుమార్ ఆచార్యులు, రామానుజాచార్యులు స్వామివారికి 108 కలశములతో పాలు,పెరుగు తేనె, నెయ్యి, పండ్లరసాలతో తిరుమంజన స్నపనం అభిషేకం నిర్వహించారు. భక్తులు గోవింద నామస్మరణ భజనలు కీర్తనలు పాడి తన్మయత్వంతో పులకించారు. తదనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి ఉభయదారులకు వేద ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి వై. శ్రీనివాసరెడ్డి, ఆండాళ్ గోష్ఠి మహిళా భక్త బృందం, టివిస్వి సత్యనారాయణ, బజ్జూరి కృష్ణయ్య, గజ్జల రవీందర్, మంజుల, లక్ష్మీ, అరుణ, సరోజ,వనజ, పల్లవి తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి పార్టీ మండల కార్యవర్గ సమావేశం

**వేల్పూర్, విశాల భారతి** వేల్పూర్ మండల కేంద్రంలోని బిజెపి పార్టీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించింది. దీనికి మండల అధ్యక్షులు ఏలేటి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు పార్టీ ఎదుగుదలకు కృషి చేసే విధంగా అందరు ముందుండాలని అన్నారు. వచ్చే నెలలో బిజెపి పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం గురించి వివరించి దిశా నిర్దేశం చేశారు. ఇట్టి కార్యక్రమానికి బాల్కొండ కన్వీనర్ మల్కన మోహన్ మండల ప్రధాన కార్యదర్శిలు మల్లం రవి,లాబీశెట్టి భానుచందర్ నర్సారెడ్డి నాగేష్ రమేష్ రెడ్డి, లింగన్న, అంక్సాపూర్ రాజ్ కుమార్ రఘుపతి, నర్సా గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విషజ్వరాలపై చర్యలు తీసుకోవాలి

- **అవసరమైన డాక్టర్ లను అందుబాటులో ఉంచాలి**
- **రోగులను పిడిస్తున్న ప్రయివేట్ ఆసుపత్రిలపై నిఘా పెంచాలి**



**బెల్లంపల్లి, విశాల భారతి** ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లి సాగర్ ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లా కలెక్టర్ కి, జిల్లా వైద్య అధికారికు జిల్లాలో విస్తరిస్తున్న విషజ్వరాలు, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికున్‌గున్యా తదితరాలపై అవసరమైన చర్యలు తీసుకోవాలని, డాక్టర్ లను అందుబాటులో ఉంచే విధంగా అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రయివేట్ ఆసుపత్రులకు వస్తున్న రోగుల నుండి ఇష్టానుసారంగా ఫీజులు వాయించేస్తున్నారని వీటిపై నియంత్రణ పెట్టాలని కోరారు. ఈ సందర్భంగా అల్లి సాగర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికున్‌గున్యాతో పాటు విషజ్వరాలు రోజురోజుకు పెరుగుతున్నాయనీ అన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో కుటుంబాలకు కుటుంబాలే మంచానపడుతున్నాయి. ముఖ్యంగా గ్రామపంచాయితీల్లో పారిశుధ్యం లోపించడం వల్ల పరిస్తితి ఇంకా తీవ్రంగా మారింది. గత 10 రోజుల నుండి పరిస్థితి ఆందోళనకరంగా మారుతున్నది. ప్రతి సంవత్సరం సీజనల్ వ్యాధులపై తాత్కాలిక ఉపశమన చర్యలు తీసుకోవడం తప్ప, శాశ్వత పరిష్కారం చూపడం లేదనీ తెలిపారు. ప్రభుత్వం అధికారికంగా నమోదైన కేసుల సంఖ్య కంటే వాస్తవంగా చాలా ఎక్కువగా వున్నాయి అని అన్నారు. డెంగ్యూ, విషజ్వరాల వల్ల అక్కడక్కడా మరణాలు సంభవిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయినీ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైనన్ని మందులు, బెడ్లు, డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్స్, వైద్య పరికరాలు లేవు. మంచిర్యాల, బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లోనూ హాస్పటల్స్ రోగులతో నిండిపోతున్నాయి. చాలా చోట్ల ప్లేట్ లెట్స్‌ను నిర్ణయించే పరికరాలు అందుబాటులో లేవు. దీంతో పేద, మధ్య తరగతి రోగులు ప్రయివేటు హాస్పటల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. అవసరంలేని వైద్య పరీక్షలు, బెడ్‌ఛార్జీలు, ఇతర ఛార్జీల పేరుతో రోగులను దోపిడీకి గురిచేస్తున్నారు. ఇలాంటి ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము అని తెలిపారు. ప్రజారోగ్యం క్షీణిస్తున్న ప్రస్తుత తరుణంలో తక్షణమే అన్ని గ్రామాలల్లో, ప్రాంతాలు, మొబైల్ టీమ్‌ల ద్వారా వైద్య క్యాంపులు ఏర్పాటు చేసి వైద్య సహాయం అందించాలనీ కోరారు. అవసరమైతే సంచార వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సౌకర్యాలు అందించాలనీ డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లో దోమతెరలను పంపిణీ చేయాలి అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మొదలుకుని జిల్లా సెంటర్ల వరకు ప్లేట్‌లెట్స్ కౌంట్ మిషన్స్‌తో పాటు, హెల్త్ చెకప్, ఇతర వైద్య పరీక్షల పరికరాలు, మందులు, డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్స్‌తో పాటు, ఇతర స్టాఫ్‌ను సమకూర్చాలి. వీటితో పాటు, ఎమర్జెన్సీ పరికరాలను అందుబాటులో ఉంచాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వాన్న . కోరారు.



## గ్రామ పారిశుద్ధ్య పనుల తనిఖీ

- **మండల ప్రత్యేక అధికారి బాలు,ఎంపీడీవో సునీత**

**నూతనకల్, విశాలభారతి:** మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిధిలోని తాళ్ల సింగారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, బక్క హేముల తండా లో జరిగిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను, గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుధ్య పనులను, ఏ డబ్ల్యు డబ్ల్యు సెంటర్స్,సబ్ సెంటర్లను గురువారం తనిఖీ చేసినట్లు మండల ప్రత్యేక అధికారి బాలు,ఎంపీడీవో సునీత లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల పనులను సకాలంలో పూర్తి చేయాలని,గ్రామలలో జరుగుతున్న పారిశుద్ధ పనుల పట్ల సిబ్బంది ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. గ్రామాలలో ప్రజలకు వ్యాపిస్తున్న విష జ్వరాల పట్ల ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం పి ఓ శశికళ, మండల విద్యాధికారి రాములు నాయక్,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య సిబ్బంది,అంగన్వాడీ టీచర్స్,ఎం పి డబ్ల్యూ ఎస్ తదితరులు పాల్గొన్నారు.



## చదువుతో పాటు క్రీడలు మీద శ్రద్ధ పెట్టాలి

- **విద్యార్థులు పాఠశాల తర్వాత మైదానం బాట పట్టాలి**
- **జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట, విశాల భారతి** విద్యార్థులు చదువుకి మాత్రమే పరిమితం కాకుండా క్రీడలు మీద కూడా శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం జాతీయ క్రీడా దినోత్సవం(మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజు )సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత తో కలిసి ప్రభుత్వ ఉద్యోగులకు క్రీడా సంబరాలు కార్యక్రమాన్ని నిర్వహించి ధ్యాన్ చంద్ ఫొటో కి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల నుండి రాగానే మైదానం బాట పట్టాలని, ఆటలతో శారీరకంగా, మానసికంగా ధృడత్వం పొందవచ్చని కలెక్టర్ అన్నారు. క్రీడలు ద్వారానే దేశం సత్తా ప్రపంచానికి తెలియజేయవచ్చని.. క్రీడలలో ఎంతోమంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో విజేతలుగా రానిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు కానీ ప్రస్తుతం ఎవరు క్రీడలపై ఆసక్తి చూపటం లేదని, తల్లిదండ్రులు పాఠశాల స్థాయిలోనే తమ పిల్లల్ని సెలవు దినాలలో వారికి నచ్చిన క్రీడలలో ప్రావీణ్యం పొందేలాగా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి జి. రామచంద్రరావు, డి.ఈ.ఓ. ఆశోక్, సంక్షేమ అధికారులు శంకర్, లత, జగదీశ్వర్ రెడ్డి, టి.యన్.జి.ఓ కార్యదర్శి శ్యామ్, పి. ఈ. టి. లు,కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం అందజేత

**వేల్పూర్ విశాల భారతి** వేల్పూర్ మండలం పచ్చల నాడు కూడా గ్రామంలోని కాంగ్రెస్ కార్యకర్త జపిరి రమేష్ సోదరుడు మహేష్ ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి పరామర్శించారు. అనంతరం చనిపోయిన మహేష్ కుటుంబానికి భార్య ఇద్దరు పిల్లలు ఉండడంతో వారికి 25 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. వీరికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా ఆదుకుంటుందని అన్నారు. వీరి వెంట వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుడాల మోహన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు టక్కరి గంగాధర్, సొసైటీ డైరెక్టర్ ఘట్టపూతల నర్సారెడ్డి, లింగేశ్వర్, రెడ్ క్రాస్ సొసైటీ డివిజన్ నెంబర్ అంకన్న గారి రాజశేఖర్, నెహ్రూ, చిన్న ముత్తన్న, నోముల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ పూర్తి చేయలి


- **తెల్ల రేషన్ కార్డు నిబంధన ఎత్తివేయాలి**
- **సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లునాగార్జున రెడ్డి**

**సూర్యాపేట, విశాల భారతి** రెండు లక్షల వరకు రుణమాఫీ ఏకకాలం లో చేస్తామని ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానం ప్రకారం ఎలాంటి షరుతుల లేకుండా నిర్దిష్ట గడువులోగా రుణమాఫీ పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సూర్యాపేట మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట తాసిల్దార్ కార్యాలయం వద్ద రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 567 లో అనేక నిబంధనలు విధించడం వల్ల రైతులు రుణమాఫీ పొందలేని పరిస్థితి నెలకొంది అన్నారు. రుణమాఫీ అమలులో అనేక నిబంధనలు విధించి రైతుల సంఖ్య కుదింపు చేయడం సరికాదని షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు రోజుకు ప్రకటన చేయడంతో రైతుల్లో గందరగోళం నెలకొంది అని అన్నారు. ఇప్పటివరకు 22 లక్షల రైతు ఖాతాలో 17వేల 933 కోట్లు జమ చేసినట్లుగా ప్రభుత్వం ప్రకటించిందని, ఎన్నికల నాడు ఏకకాలంలో 2 లక్షల రూపాయలు వరకు రైతు రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసి ఆచరణలో అనేక కొర్రిలు పెట్టి రైతు రుణమాఫీ 40 శాతం కూడా పూర్తి చేయలేదు అన్నారు. సూర్యాపేటజిల్లాలో లక్షలాది మంది రైతులు అర్హుల జాబితాలో ఉంటే మూడు విడతల్లో కలిపి కొద్దిమంది మంది రైతులకు రుణమాఫీ అయిందని అన్నారు. మండలం, బ్యాంకులు, సొసైటీ వారీగా పరిశీలిస్తే కొన్నిచోట్ల పది పదిహేను శాతం కూడా రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ కోసం విడుదల చేసిన జీవో 567 సవరించి రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలని కోరారు. రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న దానితో సంబంధం లేకుండా ప్రభుత్వం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పహాణ నకల మీద రుణం తీసుకుని రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని,గతం లో పాస్ పుస్తకాలు ఉండి రుణం తీసుకుని ప్రస్తుతం పాసుపుస్తకాలు లేని రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు. రైతు బంధు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ జరిగినప్పుడు రుణమాఫీలో సాంకేతిక సమస్యలు అంటూ కాలయాపన చేయడం సరికాదు అని అన్నారు. రుణమాఫీ కాక కొందరు రైతులు, రుణమాఫీ వచ్చి తిరిగి రుణాలు మంజూరు కాక మిగతా రైతులు పొలాలు వదిలి బ్యాంకులు చూట్టూ , వ్యవసాయ శాఖ కార్యాలయాలు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని అన్నారు. తుది విడత గడువు ప్రకటించి ఆలోపు బ్యాంకు లో అప్పు ఉన్న ప్రతి రైతు కు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్నా పేద, బడుగు బలహీన వర్గాల రైతాలకుపాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు సంబంధించిన సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మేకనబోయిన శేఖర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండ వెంకట్ రెడ్డి, రైతు సంఘం నాయకులు నారాయణ వీరారెడ్డి, నాగిరెడ్డిశేఖర్ రెడ్డి, పందిరి సత్యనారాయణరెడ్డి, రెడ్డి మోహన్ రెడ్డి, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## హనుమంత్ రెడ్డి మరమ్మత్తుల పనులుప్రారంభం

**బాల్కొండ, విశాల భారతి** మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో గురువారం చౌట్ పల్లి హనుమంత్ రెడ్డి ఎత్తిపోతల పథకం మరమత్తుల పనులను బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. పైప్లైన్ లీకేజి వల్ల నీటి సరఫరా సమస్యలు తలెత్తడంతొ బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ చొరవ తీసుకొని మరమ్మత్తులకు కావాలసిన రూ.44 లక్షల నిధులను మంజూరు చేయించారు. ఆ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## దత్తాశ్రమంలో రుద్రాభిషేకాలు

**వేల్పూర్ విశాల భారతి** అంక్సాపూర్ గ్రామంలోని స్వర్గీయ విట్టల్ గౌడ్ మహారాజ్ ఏర్పాటు చేసిన పాదరసలింగ దేవాలయంలో ప్రతి ఏటా శ్రావణమాసంలో నిర్వహించే అఖండ సంతత దార మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలను దత్తాశ్రమ మహారాజ్ జగన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం 29 న ప్రారంభమై 30వ తేదీన 11 గంటలకు ముగుస్తుందన్నారు. అనంతరం గురుపాదుక పూజోత్సవం, మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి భక్త జనులంతా హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు.



# సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ తినే సాధ్యం

- **బిఆర్ఎస్ అనంతగిరి మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి**


**అనంతగిరి, విశాలభారతి:** సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ తినే సాధ్యమని బిఆర్ఎస్ అనంతగిరి మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి అన్నారు. అనంతగిరి మండల పరిధిలోని గొండ్రియల గ్రామంలో ఉన్న ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు సన్మానించిన అనంతరం భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ప్రజలకు అందించిన ఘనత బిఆర్ఎస్ కే దక్కిందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సారథ్యంలో అనంతగిరి మండలం అభివృద్ధి చెందిందని తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ అనంతగిరి మండల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు సంతోష్, ఎంపిటిసి కృష్ణవేణి హరీష్, ఉషారాణి,హనుమంతరావు,సైదులు,రాము, బోస్,మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# సిటీ స్టైల్ జిమ్ముకు బంగారు పతకం

- **ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు, పతకం సాధించిన సిటీస్టైల్ జిమ్ క్రీడాకారుడు**

**భద్రాచలం, విశాలభారతి:** పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశి వాజేడు మండలం ఇప్పగూడెంకు చెందిదినసరి కూలీగా పనిచేస్తున్న యువకుడిని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ తరపున ప్రోత్సహించి జాతీయస్థాయిలో గెలుపొంది, అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విషయం జిల్లా వాసులకు విధితమే. యూరప్ ఖండంలో మాల్టా దేశంలో జరిగే ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 7 వరకు జరిగే అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనాలంటే ప్రతి క్రీడాకారుడు2, 10,000 రూపాయలను పవర్ లిఫ్టింగ్ ఇండియాకు చెల్లించవలసి ఉండగా, నిరుపేద గిరిజన బిడ్డ అయిన మోడెం వంశీ వెళ్లలేక నిరాశ చెందాడు . ఈ విషయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ దృష్టికి రాగా మోడెం వంశీని ఎలాగైనా భారతదేశం తరుపున అంతర్జాతీయ స్థాయి పోటీలకు పంపాలని కంకణం కట్టుకున్నారు. జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు, ప్రెసిడెంట్ భోగాల శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి, భద్రాచలం పట్టణంలో సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసి విరాళాలు సేకరించి పంపారు.



# బీటీపీఎస్ ఉద్యోగులు రేషన్ కార్డులు తొలగించాలి

- **సామాజిక కార్యకర్త బోడ లక్ష్మణ్ రావు**

**మణుగూరు, విశాలభారతి:** భద్రాద్రి, ధర్మ పవర్ స్టేషన్ లో భాగంగా భూములను కోల్పోయి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి, నెలకు 60 నుంచి 70 వేల రూపాయలు జీతాలు తీసుకుంటున్న బి టి పి ఎస్ ఉద్యోగుల రేషన్ కార్డులను తొలగించాలని సామాజిక కార్యకర్త బోడ లక్ష్మణ్ రావు అన్నారు. గురువారం నాడు మణుగూరు, పినపాక మండలాల్లో పర్యటించి ఆయన మాట్లాడారు మణుగూరు, పినపాక భూ నిర్వాసిత ఉద్యోగులను, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ నేటికీ నిరుపేదలుగా గుర్తిస్తూ వారికి తెల్ల రేషన్ కార్డులు అలాగే ఉంచి, కళ్యాణ లక్ష్మి పథకం ఉచిత రేషన్ బియ్యం ఇతర ప్రభుత్వ ఉచిత పథకాలు అందజేయడం చాలా బాధాకరమైనదని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికీ బి టి పి ఎస్ భూ నిర్వాసిత ఉద్యోగులు తెల్ల రేషన్ కార్డు ఉన్న వారిని ఉద్దేశిస్తూ ప్రభుత్వ ఉద్యోగులే తెల్ల రేషన్ కార్డులు కలిగి, ప్రభుత్వ పథకాలను స్వాహా చేస్తున్నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకుండా వారికి సహకరిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి అదేవిధంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు ప్రభుత్వ ఉద్యోగులకు తెల్ల రేషన్ కార్డులను తొలగించాలని గురువారం నాడు బోడ లక్ష్మణరావు కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి లేఖ రూపంలో అందించారని తెలిపారు.



# ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యం

- **శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**

**కరకగూడెం, విశాలభారతి:** మండల పరిధిలో నిరుపేద కుటుంబాలకు రెండు లక్షల 45 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ పథకం నిరుపేదలకు ఒక వరం లాంటిది అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ఇబ్బందులు తొలగించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ పాలనలోనే బడుగు బలహీన వర్గాలు, మైనార్టీలు, రైతులు, రైతు కూలీలు, యువకులకు, నిరుపేదలకు న్యాయం జరుగుతుందన్నారు. రైతులకు రుణాలు మాఫీ చేసి రైతు పక్షపాతిగా నిలిచిందని, రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రైతులకు,నిరుపేదలకు అన్ని వర్గాల ప్రజలకు,నిరుద్యోగ యువతకు ఎల్లప్పుడు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. మండలంలోని పులుసుబొంత ప్రాజెక్టుకి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి నిధులు మంజూరు చేయించి ప్రాజెక్టును పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. మాటలు చెప్పేవారు ఎంతోమంది వస్తారు వారు ఎవరిని నమ్మవద్దని రానున్న ఎన్నికలలో ప్రజా ప్రభుత్వానికి మద్దతు పలకాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, మండల నాయకులు ఎర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన సమితిని బలోపేతం చేయాలి

- **ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి గోపగాని శంకర్రావు**




**కొత్తగూడెం, విశాలభారతి:** తెలంగాణ జన సమితిని బలోపేతం చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి గోపగాని శంకర్రావు పిలునిచ్చారు. గురువారం తెలంగాణ జన సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా అధ్యక్షులు బరకడ దేవదానం అధ్యక్షతన కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇంచార్జ్ గోపగాని శంకర్రావు హాజరై మాట్లాడారు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తెలంగాణ జన సమితి పార్టీని బలోపేతం చేయాలని విస్తృత స్థాయి సభ్యత్వాన్ని నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం ఉమ్మడి ఖమ్మం జిల్లా సమావేశాన్ని నియోజకవర్గం మండలాల నుంచి పార్టీ జిల్లా మండల బాధ్యులు హాజరై పార్టీ నిర్మాణంపై చర్చించారు. పార్టీ క్రియాశీలకు సభ్యత్వం 100 రూపాయలు గా రాష్ట్ర కమిటీ నిర్ణయించడం జరిగిందని సాధారణ సభ్యత్వం ఎక్కువ మొత్తంలో పార్టీ సభ్యత్వం ఇచ్చి పార్టీ నిర్మాణాన్ని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని పార్టీ తీర్మానించారు. జిల్లా నిర్మాణానికి పార్టీ సభ్యులు కృషి చేయాలని వారు కోరారు మిలియన్ మార్చ్ స్ఫూర్తితో తెలంగాణ జన సమితి పార్టీ మరింత ముందుకు తీసుకుపోయి గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేసి రాబోయే పార్టీ ప్లీనరీ సమావేశం నాటికి అన్ని కమిటీలు పూర్తి చేసి సెప్టెంబర్ 30 న రాష్ట్ర పార్టీ ప్లీనరీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ మైనార్టీ విభాగం నాయకులు ఎస్కే నబీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బరగడ దేవదానం, ఖమ్మం జిల్లా కన్వీనర్ వడ్డెబోయిన బాబు, టీజేఎస్ కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్ రెడ్డి, జిల్లా నాయకులు కుడికాల ఆంజనేయులు, వల్లాల భరత్, సర్దార్ రాజేందర్ ప్రభాకర్ రెడ్డి నాగేశ్వరరావు లక్ష్మి నాగిరెడ్డి సత్యనారాయణ, దుర్గారావు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# గుడికి ఆర్థికసాయం చేసిన మాజీ సర్పంచ్

**మరిపెడ,విశాలభారతి:** జిల్లా మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో ఎస్సీ కాలనీలో కుల దేవత అయినటువంటి సవార్ లచ్చమ్మ గుడి నిర్మాణ పనుల కోసం ఎస్సీ కాలనీ వాసులు అందరూ కలిసి గ్రామ మాజీ సర్పంచ్ నూకల కిషన్ రెడ్డిని కలిసి గుడికి సంబంధించిన వివరాలు తెలియజేసి గుడికి మీ వంతు ఆర్థిక సహాయం చేయాలి అని కాలనీ వాసులు అడగగా వెంటనే స్పందించిన నూకల కిషన్ రెడ్డి కాలనీలో ఉన్నటువంటి సవార్ లచ్చమ్మ గుడికి వచ్చి గుడిని పరిశీలించి తప్పకుండా నా వంతు సహాయంగా ఒక 80.000 వేల రూపాయలు ఆర్థిక సహాయం తప్పకుండా చేస్తా అని హామీ ఇచ్చారు గుడికి సంబంధించిన మరమ్మత్తులు మరియు స్లాపు కొరకు వినియోగించుకోండి అని చెప్పాడు దీంతో అక్కడ ఉన్నటువంటి కాలనీవాసులందరూ సంతోషం వ్యక్తం చేశారు అడగగానే ఆర్థిక సహాయం చేస్తా అన్నందుకు ప్రజలందరూ సంతోషించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నూకల కిషన్ రెడ్డి మాజీ ఎంపీటీసీ పులుసు రజిత చిరంజీవి, వార్డు మెంబర్, బోడపట్ల రవి, వడ్లకొండ వెంకన్న, మహేష్ వడ్లకొండ రవి, శ్రీకాంత్ , యాకుబ్, కాలనీవాసులందరూ పాల్గొన్నారు.




# పాఠశాల స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించాలి

- **ఎమ్మెల్యే మందుల సామేల్**

**తుంగతుర్తి, విశాలాభారతి:** పాఠశాల స్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహించాలని స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. మండల పరిధిలోని వెంపటి గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో పానుగంటి సుమతీ దేవి స్మారకార్థం దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉపాధ్యాయులు క్రీడలను ప్రోత్సహించినట్టయితే పలువురు క్రీడాకారులుగా రాణిస్తారని, స్పోర్ట్స్ కోటాలో వారికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అందుకు పోలీస్ ఉద్యోగాలలో వెంపటి గ్రామమే ఆదర్శమని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై సైతం దృష్టి సారించాలని రెండు రోజులపాటు జరగనున్న క్రీడల్లో రాణించే విద్యార్థులకు జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో పాల్గొనే అవకాశం లభిస్తుందని తెలియజేశారు. తొలుత జాతీయ జెండా ఎగుర వేశారు. మార్చ్‌ఫాస్ట్‌లో విద్యార్థుల నుంచి గౌరవవందనం స్వీకరించారు. క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. క్రీడలను ప్రారంభించి విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. జాతీయ నాయకుల వేషధారణలో ఉన్న చిన్నారులతో ఫోటో దిగి ఎమ్మెల్యే సందడి చేశారు. కార్యక్రమంలో దాయం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాయం ఝాన్సీ రాజిరెడ్డి, ఎస్జీఎఫ్ మండల కన్వీనర్ బోయిని లింగయ్య, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, దాయం విక్రమ్ రెడ్డి,మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు నల్లు రామచంద్రారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

- **ఇంటింటా ఆరోగ్య సర్వే**
- **వైద్యాధికారి కారం మధు**

**కరకగూడెం, విశాలభారతి:** మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మధు ఆధ్వర్యంలో మండలంలోని కరకగూడెం ,అనంతరం, బట్టుపల్లి, రఘునాధపాలెం,నాలుగు గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో జ్వరం ఉన్న వారికి రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందజేయనైనది. ప్రతి గ్రామంలో ఇంటింటా రాపిడ్ ఫీవర్ సర్వే చేసి, ప్రజలకు వర్షాకాలంలో వచ్చే దోమలవ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులు గురించి ప్రజలకు అవగాహన కల్పించనైనది. ప్రతి ఒక్కరు కూడా ఇంట్లో డ్రై డే ఆక్టివిటీస్ చేస్తూ లార్వా లేకుండా చూసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు కృష్ణ, నరసింహారావు, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# బీసీల రాజకీయ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

- **బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**

**పాలకీడు, విశాలభారతి:** జనాభాలో 56 శాతంగా ఉన్న బీసీలకు చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. గురువారం నాడు ఆయన నేరేడుచర్ల మండల కేంద్రంలో బీసీ ముఖ్య నాయకులతో కలసి పాత్రికేయులతో మాట్లాడుతూ జనాభాలో 12 శాతం ఉన్న ఎస్సీలకు రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించారని, అలాగే గిరిజనులకు కూడా రాజకీయ రిజర్వేషన్ ఉన్నదని, మరి 56 శాతంగా ఉన్న బీసీలకు ఎందుకు చట్టబద్ధత కల్పించడం లేదని, ఆయన ప్రశ్నించారు. కేవలం బీసీల మధ్య ఐక్యత లేకపోవడం వల్లనే ఇలా జరుగుతుందని, ఐక్యత ఎంతో అవసరం అనే విషయాన్ని బీసీలంతా గుర్తెరగాలని స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా అసెంబ్లీలలోను, పార్లమెంట్లోనూ బీసీలకు ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ, రాజకీయ రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఆయన వెంట మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య బీసీ హక్కుల సాధన సమితి నాయకులు రావుల సత్యం ఊదర వెంకన్న ఉన్నారు.

# ఎమ్మార్వో పట్టించుకోవడం లేదు

- **ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవిన్యూ యంత్రాంగం విఫలం**
- **కబ్జాకు గురైనట్లు అన్ని డాక్యుమెంట్లు ఇచ్చినా పట్టించుకోవడం లేదు**



**పాలకుర్తి, విశాలభారతి:** తమ గ్రామంలో ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్లు అన్ని సాక్ష్యాలు ఇచ్చిన తహసీల్దార్ పట్టించుకోవడం లేదని మల్లంపల్లి గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని ఎర్రబోడు వద్ద గల సర్వే నెంబర్ 341లో మొత్తం 15 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని గ్రామస్తులు గంగారపు సోమయ్య, గంగారపు సందీప్ కుమార్ తెలిపారు. ఇదే విషయమై అన్ని సాక్షాలతో, డాక్యుమెంట్లతో చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చామని, కానీ ఆయన ఏమాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వ్యక్తులకు ఫోన్ చేసి రమ్మన్నామని, కానీ వారు రావడం లేదని ఎమ్మార్వో తెలిపారని చెప్పారు. వారు రాకపోతే తాను చేసేదేముందని ఎమ్మార్వో సమాధానం ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు. కావాలంటే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసుకోవాలని ఆయన చెప్పారని అన్నారు. ఓవైపు హైడ్రా పేరుతో హైదరాబాద్ లో ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటుంటే ఇక్కడ మాత్రం రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.




# కూన్య తండాలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు

**మరిపెడ,విశాలభారతి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవి ఆధ్వర్యంలో పురుషోత్తమాయగూడెం,ఇటుకల గడ్డ తండా మరియు మున్సిపాలిటీ పరిధిలో ఎస్టి బాయ్స్ హాస్టల్, కూన్య తండా లో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరాల్లో 150 మంది కి రక్త నమూనాలు సేకరించి, పరీక్షించి మందులు పంపిణి చేయడం జరిగింది. ప్రజలు ముఖ్యం గా పరిసరాలు పరిశుభ్రత పాటించాలని ,ఈగ లు, దోమలు అవాసాలు పెరగకుండా జాగ్రత్త లు తీసుకోవాలని,స్వచ్ఛమైన నీరు త్రాగాలని, ఆహార పదార్థాలు వేడిగా ఉన్నపుడే తినాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అన్ని రకాల పరీక్షలు ప్రతి రోజు చేయడం జరుగుతుందని ప్రజలు అందరు వినియోగించుకోవాలిని డాక్టర్ రవి తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి, మల్టీ లెవల్ హెల్త్ ప్రొవిడర్లు సాయిశ్రీ, అఖిల, సిరి, హెల్త్ సూపెర్వైసోర్ కృష్ణ, ఆచార్యులు, లక్ష్మి, ఏ ఎన్ ఎం లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.




# రైతులందరికీ రుణమాఫీ చేయాలి

- **సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి**

**నూతనకల్, విశాలభారతి:** రుణమాఫీ కానీ రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా 2015 నుండి 2023 వరకు తీసుకున్న వారందరికీ మాఫీ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి కోరారు. గురువారం నూతనకల్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను గందరగోళ పరిస్థితికి తెచ్చిందన్నారు. మంత్రులు ఇచ్చే ప్రకటనలో స్పష్టమైన వైఖరి లేదని విమర్శించారు. రాష్ట్రంలో 40 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ అందిందని, అప్పు ఇచ్చినప్పుడు లేని షరతులు ఇప్పుడు ఎలా ఉంటాయని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక కారణాలతో తప్పించుకోవాలని చూస్తుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల నాయకులు బొజ్జ శ్రీను ,బత్తుల జనార్ధన్, గజ్జల శ్రీనివాస్ రెడ్డి ,కామ పరమేష్, బాణాల విజయ్ ,కొల్లు జనార్ధన్, జటంగి లింగయ్య, కూసు సైదులు, అంజపల్లి లక్ష్మయ్య, రాఘవులు,ఇంద్రారెడ్డి ,సామా వేంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో

# గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

**డోర్నకల్ , విశాలభారతి:** మరిపెడ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తొర్రూర్ డిఎస్పి సురేష్ మాట్లాడుతూ రాబోవు గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పండగను జరుపుకోవాలని వివిధ కుల సంఘాల పెద్దలను గణేష్ ఉత్సవ కమిటీ పెద్దలను పిలిపించి మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో మరిపెడ సిఐ రాజ్ కుమార్ గౌడ్ ఎస్ఐ లు సతీష్ గౌడ్ ,సంతోష్ కుమార్, ఝాన్సీ, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# 'కూలీ' నుంచి సైమన్‌గా కింగ్ నాగార్జున



సూపర్‌స్టార్ రజనీకాంత్ 'జైలర్' బ్లాక్ బస్టర్ తర్వాత ప్రస్తుతం తన LCU నుండి వరుస బ్లాక్‌బస్టర్‌లతో అదరగొడుతున్న సెన్సేషనల్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ'సినిమా చేస్తున్నారు. ఇది రజినీకాంత్ కి 171 మూవీ. సన్ పిక్చర్స్ నిర్మిస్తోన్న ఈ సినిమా టైటిల్ రివీల్ టీజర్ కు మ్యాసీవ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రంలో సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శృతి హాసన్, మహేంద్రన్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. మరింత స్టార్ పవర్‌ను జోడించడానికి, మేకర్స్ కింగ్ నాగార్జునను ప్రత్యేక పాత్రలో పోషించినట్లు నాగార్జున పుట్టినరోజున అనౌన్స్ చేశారు. నాగార్జున ను సైమన్‌గా పరిచయం చేశారు, ఫస్ట్ లుక్ పోస్టర్ డైనమిక్ అవతార్‌ను ప్రజెంట్ చేస్తోంది. స్టైలిష్ షేడ్స్ మెరుస్తున్న గోల్డ్ వాచ్‌తో కనిపించిన ఫస్ట్ లుక్ అదిరిపోయింది. నాగార్జున చేరికతో స్టార్ పవర్ నెక్స్ట్ లెవల్ కి వెళ్ళింది. రజనీకాంత్, నాగార్జున అభిమానులకు ఇది గ్రేట్ ట్రీట్. నాగార్జున పాత్రకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. కళానిధి మారన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో టాప్ టెక్నీషియన్లు పని చేస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు గిరీష్ గంగాధరన్ కెమెరామ్యాన్ గా పని చేస్తున్నారు. ఫిలోమిన్ రాజ్ ఎడిటర్. ఈ సినిమా 2025లో విడుదల కానుంది.

# 'శ్వాగ్' కంటెంట్ డ్రివెన్ వెరైటీ మూవీ

**నిర్మాత టిజి విశ్వ ప్రసాద్**




కింగ్ అఫ్ కంటెంట్ శ్రీవిష్ణు వైవిధ్యమైన పాత్రలతో అదరగొడుతున్నారు. ఎంటర్టైన్మెంట్ తో ఆకట్టుకునే సబ్జెక్ట్‌లను బ్యాలెన్స్ చేయడంలో పేరుపొందిన శ్రీ విష్ణు సూపర్ హిట్ 'రాజ రాజ చోరా' తర్వాత డైరెక్టర్ హసిత్ గోలీతో తన సెకెండ్ కొలాబరేషన్ గా 'శ్వాగ్' తో అలరించబోతున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మేకర్స్ ఈరోజు ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. శతాబ్దాల క్రితం పురుషుల ఉనికికే ముప్పు పొంచి ఉన్న కాలంలో, వింజమర వంశానికి చెందిన రాణి రుక్మిణీ దేవి పురుషులపై తీవ్రమైన ద్వేషాన్ని పెంచుకుంది, తనకు ఒక కొడుకు పుడితే చంపడానికి కూడా వెనుకాడదు. అయితే రాజవంశంపై ఒక శాపం చివరికి పరిస్థితిని రివర్స్ చేస్తుంది. ఇది క్రమంగా మార్పుకు దారితీస్తుంది. అక్కడ పురుషులు స్త్రీలపై ఆధిపత్యం చెలాయించడం ప్రారంభిస్తారు. శ్రీవిష్ణు, హసిత్ గోలీ కాంబినేషన్‌లో ఎంటర్ టైన్మెంట్ గ్యారెంటీ గా ఉంటుంది. ఈసారి, వారు యూనిక్ బ్యాక్ డ్రాప్ లో బలమైన కథతో ఎంటర్ టైన్ చేయబోతున్నారు. ఇండియన్ సినిమాలో ఇంతకు ముందు టచ్ చేయని ఎలిమెంట్స్ ఈ సినిమాలో ఉంటాయి, అవి నెక్స్ట్ ప్రమోషనల్ మెటీరియల్‌లో రివిల్ అవుతాయి. శ్రీ విష్ణు...కింగ్, భవభూతి, సింగ, యయాతి వంటి విభిన్నమైన పాత్రలలో అద్భుతంగా అలరించారు. క్వీన్ రుక్మిణీ దేవిగా రీతూ వర్మ మెప్పించింది. టీజర్‌లో మీరా జాస్మిన్, సునీల్, దక్షనాగార్కర్, శరణ్య ప్రదీప్ వంటి ఇతర పాత్రలు కూడా కీలకంగా ఉన్నాయి. టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో శ్రీవిష్ణు.. మగ మహారాజులకు, మకుటం లేని మహారాణులకు స్వాగనిక వంశానికి స్వాగతం. టీజర్ మీ అందరికీ నచ్చినందుకు చాలా ఆనందంగా వుంది. ఇలాంటి కథ నాకు ఇచ్చిన హసిత్ చాలా థాంక్స్. చాలా గొప్ప కథ. ఇండియన్ స్క్రీన్ లో ఇప్పటివరకూ రాలేదు. ఇది మనఅందరి ఇళ్ళలో వున్న పాయింట్ అయినా స్క్రీన్ పైకి ఇప్పటివరకూ రాలేదు. ఇలాంటి కంటెంట్ ని సినిమా చేయడానికి ముందుకువచ్చిన నిర్మాత విశ్వప్రసాద్ గారికి థాంక్ యూ. ఇలాంటి సినిమాలు చేయాలంటే చాలా దమ్ముండాలి. టీంలో అందరికీ థాంక్ యూ. త్వరలోనే రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తాం.'అన్నారు. నిర్మాత టి.జి. విశ్వ ప్రసాద్ ..శ్రీవిష్ణు, హసిత్ తో కలసి రాజ రాజ చోర సినిమా చేశాం. ఇది మా సెకండ్ మూవీ. ఇది కంటెంట్ డ్రివెన్ వెరైటీ మూవీ. కమల్ హసన్ గారి ఇంద్రుడు చంద్రుడు లాంటి సినిమాలు చూసిన ఎక్స్ పీరియన్స్ ని ఇస్తుంది. ఒక మంచి వెరైటీ కంటెంట్ ని ఇస్తున్నామని అనుకుంటున్నాం' అన్నారు.



# నాగార్జున బర్త్ డే స్పెషల్ కుబేర న్యూ పోస్టర్

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, నేషనల్‌అవార్డ్‌విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల మోస్ట్‌వెయిటెడ్ పాన్ ఇండియా మూవీ కుబేర. లీడ్ రోల్స్ తో సహా రష్మిక మందన్న పాత్రని పరిచయం చేసిన పోస్టర్లు, గ్లింప్స్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. నాగార్జున పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌లో నాగార్జున న్యూ లుక్‌లో, స్టైలిష్ గా ఎదురుగా ఉన్నవారికి ఆప్యాయంగా పలకరిస్తూ కనిపించారు. అతని చిరునవ్వు ఎప్పిరియన్స్ కి ఎలిగెన్స్ ని యాడ్ చేసింది. హై బడ్జెట్ తో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో జిమ్ సర్భ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌పై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు నిర్మిస్తున్న కుబేర, తమిళం, తెలుగు, హిందీ భాషల్లో మల్టిలింగ్వల్ ప్రాజెక్ట్‌గా రూపొందుతోంది.

# అంగరంగ వైభవంగా "లగ్గం" టీజర్ లాంచ్ !!!



సుభిషి ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై వేణుగోపాల్ రెడ్డి నిర్మిస్తున్న సినిమా లగ్గం. ఈ సినిమాకు రమేశ్ చెప్పాల . కథమాటలుస్క్రీన్ ప్లేదర్శకత్వం వహిస్తున్నారు. పెళ్లిలో ఉండే విందు,చిందు, కన్నుల విందుగా చూపించబోతున్నారు. ఇది తెలంగాణ నేపథ్యంలో జరిగే తెలుగు సినిమా. రెండు రాష్ట్రాల వాళ్ళు ఈ చిత్రం చూసి మాట్లాడుకుంటారు. ఈ చిత్ర టీజర్ లాంచ్ కార్యక్రమం హైదరాబాద్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ తో పాటు హీరో ఆది సాయికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో ఆది సాయికుమార్ మాట్లాడుతూ... "లగ్గం టీజర్ చాలా బాగుంది, విజువల్స్ అదిరిపోయాయి, డైరెక్టర్ రమేష్ చెప్పాల గారు మంచి టేస్ట్ తో ఈ సినిమాను తీశారనిపిస్తుంది. నిర్మాత వేణు గారికి, చిత్ర యూనిట్ సభ్యులందరికి బెస్ట్ విషెస్. ఈసినిమాలో నటించిన రాజేంద్రప్రసాద్ గారితో, రోహిణి గారితో, కృష్ణుడు గారితో నాకు మంచి ట్రావెల్ ఉంది. నాకు బాగా దగ్గరివారందరు ఈ సినిమాలో ఉండడం సంతోషంగా ఉంది, ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు. డైరెక్టర్ రమేష్ చెప్పాల మాట్లాడుతూ... లగ్గం సినిమా ఇంత అద్భుతంగా రావడానికి కారణమైన అందరికి ధన్యవాదాలు, ముఖ్యంగా నిర్మాత వేణు గోపాల్ రెడ్డి గారు ఈ సినిమా కథను నమ్మి ఈ సినిమాను నిర్మించారు. కథ, కథనం ఈ సినిమాకు బలం. కుటుంబం మొత్తం కలిసి చూసేలా ఈ సినిమా ఉంటుంది, టీజర్ కు వస్తోన్న రెస్పాన్స్ చాలా బాగుంది." అన్నారు. నిర్మాత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... "మంచి సినిమా చెయ్యాలనే ఆలోచనలో ఉన్నప్పుడు డైరెక్టర్ రమేష్ చెప్పాల గారు తీసిన భీమదేవరపల్లి సినిమా చూసాను, చాలా బాగా నచ్చి వెంటనే రమేష్‌గారితో సినిమా చేయాలని అనుకున్నాను, ఈ క్రమంలో రమేష్‌గారు లగ్గం కథ చెప్పడం జరిగింది, కథ నచ్చి వెంటనే సినిమా స్టార్ట్ చేశా, మంచి స్టోరీ, స్క్రీన్ ప్లే, ఫీల్ గుడ్ సాంగ్స్ లగ్గం సినిమాలో ఉన్నాయి, ఈ సినిమా మీ అందరికి నచ్చుతుందని భావిస్తున్నాను" అన్నారు.




# తెలుగు భాష, సంస్కృతి, హైందవ విలువలని ప్రతిబింబించేలా ఉంటుంది

**: ప్రెస్ మీట్ లో డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి**

తెలుగు చిత్రసీమలో విశిష్టమైన నందమూరి వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకువెళుతూ, లెజెండరీ శ్రీ ఎన్టీఆర్ ముని మనవడు, హరికృష్ణ మనవడు, దివంగత శ్రీ జానకిరామ్ తనయుడు యంగ్ చాప్ నందమూరి తారక రామారావు ఫిలిమ్స్ లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నారు. ఈ చిత్రంలో తెలుగమ్మాయి వీణ రావ్ హీరోయిన్ గా నటిస్తున్నారు. డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ ని "న్యూ టాలెంట్ రోర్స్ @" బ్యానర్‌పై యలమంచిలి గీత నిర్మించనున్నారు. కింగ్ అక్కినేని నాగార్జున సెలబ్రేట్ చేసుకుంటూ, తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు మేకర్స్ ఈ ప్రాజెక్ట్ కి సంబధించిన ముఖ్యమైన అప్డేట్ ఇచ్చారు. ఈ సినిమా 1980 నేపథ్యంలో వుంటుందని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి మాట్లాడుతూ.. సభకు నమస్కారం. ఈ సినిమాకి సంబధించిన మొదటి ఈవెంట్ మా ఆరాధ్య దైవం నందమూరి తారకరామారావు గారి అబ్బాయి నందమూరి బాలకృష్ణ గారి పుట్టిన రోజున జరుపుకున్నాం. రెండో ఈవెంట్ నేను మిత్రుడిగా భావించే సూపర్ స్టార్ మహేష్ బాబు గారి బర్త్ డే సందర్భంగా జరుపుకోవడం జరిగింది. అక్కినేని నాగార్జున గారు నాలో ప్రతిభని గుర్తించి దర్శకుడిగా జన్మనిచ్చారు. ఆయన నాకు గాడ్ ఫాదర్. ఆయన బర్త్ డేని పురస్కరించుకోని ఈ మూడో వేడుక జరుపుకోవడం ఆనందంగా వుంది. నాగార్జున గారికి మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు. నాగార్జున గారు, హరికృష్ణ గారిని కలిపి సీతారామారాజు సినిమా తీయడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. యాదృచ్ఛికంగా హరికృష్ణ గారి వర్ధంతి నేడు కావడం బాధకరం. హరికృష్ణ గారికి అంజలి ఘటిస్తున్నాను. ఆయన నా మనసులో చిరస్థాయిగా నిలిచిపోతారు. నాకు తెలుగు భాష అంటే చాలా ఇష్టం. సృష్టిలో ప్రతి శబ్దాన్ని అక్షర రూపంలో రాగలిగే భాష తెలుగు. తెలుగు భాషా దినోత్సవం రోజున ఈ వేడుక జరుపుకోవడం ఆనందంగా వుంది. ఈ వేడుక ఒక్క ముఖ్య ఉద్దేశం.. ఈ సినిమా కథా నేపథ్యం ప్రకటించడం. 1980 నేపథ్యంలో ఈ కథ జరగబోతోంది. ఈ నేపథ్యం బలీయమైన తెలుగు భాష, సంస్కృతి, తెలుగు జాతి నేపథ్యం ఇది. తెలుగు భాషా, సంస్కృతి, విలువలు గురించి చెప్పాలని ఎప్పటినుంచో భావిస్తున్నాను. సందేశంలా కాకుండా మంచి వాణిజ్య విలువలు వున్న అంశాలు వున్నప్పుడే ఇలాంటి కథ చెయ్యాలి. అలాంటి వాణిజ్య విలువలు అన్నీ కుదిరిన కథ ఇది. తెలుగు భాషా దినోత్సవం రోజున, గిడుగు వెంకట రామమూర్తి గారి జన్మదినం పురస్కరించి ఈ నేపథ్యం ప్రకటించడం చాలా ఆనందంగా వుంది. ఇందులో కొన్ని సన్నివేశంలో భావోద్వేగాలని పద్యరూపంలో కూడా ప్రకటించడం జరుగుతుంది. ఇది తెలుగు భాషకు ఇస్తున్న ఒక జ్ఞాపిక లాంటి ప్రక్రియ. చాలా కష్టపడి పని చేస్తాం. మీ అందరికీ నచ్చేలా చేస్తాం' అన్నారు

# థింక్ సినిమా ప్రొడక్షన్ కంపెనీ అనౌన్స్ మెంట్




"శుక్ర", "మాటరాని మౌనమిది" వంటి వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు దర్శక నిర్మాత పూర్వాజ్. ఆయన ప్రస్తుతం "ఏ మాస్టర్ పీస్" అనే భారీ సూపర్ హీరో చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ, జ్యోతి పూర్వాజ్, మనీష్ గిలాడ , అషు రెడ్డి, స్నేహ గుప్త కీ రోల్స్ లో నటిస్తున్నారు. శుక్ర, మాటరాని మౌనమిది, ఏ మాస్టర్ పీస్ సినిమాల నిర్మాణంలో భాగమైన పూర్వాజ్...తాజాగా 'థింక్ సినిమా' ప్రొడక్షన్ హౌస్ ను ప్రకటించారు. థింక్ సినిమా బ్యానర్ ద్వారా కంటెంట్ ఉన్న మంచి సినిమాలతో ప్రేక్షకుల్ని అలరించబోతున్నట్లు ప్రొడ్యూసర్, డైరెక్టర్ పూర్వాజ్ తెలిపారు. ఈ సంస్థ మొదటి సినిమా ఈ ఏడాదిలోనే ప్రారంభమై వచ్చే ఏడాది జూలైలో విడుదలకు తీసుకొస్తామని పూర్వాజ్ వెల్లడించారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాత పూర్వాజ్ మాట్లాడుతూ మేము గతంలో పలు పైలట్ ఫిలింస్, వెబ్ మూవీస్ చేశాం. శుక్ర, మాటరాని మౌనమిది, ఏ మాస్టర్ పీస్ చిత్రాల నిర్మాణంలో భాగమయ్యాం. ఆ ప్రాజెక్ట్స్ లతో ప్రొడక్షన్ లో వచ్చిన అనుభవంతో సొంత నిర్మాణ సంస్థ థింక్ సినిమాను ప్రకటిస్తున్నాం. మా సంస్థలో కంటెంట్ ఓరియెంటెడ్ మూవీస్ చేసి ఒక మంచి బ్యానర్ గా స్థిరపడాలని ఆశిస్తున్నాం. థింక్ సినిమా సంస్థలో మొదటి సినిమా ఈ ఏడాది ప్రారంభించి వచ్చే ఏడాది జూలైలో విడుదల చేస్తాం. అన్నారు.



# అందంతో తడాఖా చూపిస్తున్న ముద్దుగుమ్మ

తమిళ బ్యూటీ ఆండ్రియా జెరేమియా మోడల్ గా, హీరోయిన్ గా, సింగర్ గా అలరించి మల్టీ ట్యాలెంటెడ్ అనిపించుకుంది. తమిళంలో పలువరు స్టార్ హీరోలకు జోడీగా నటించిన ఈ అమ్మడు ఇతర భాషల్లో కూడా నటించింది. తెలుగు లో ఆండ్రియా తడాఖా సినిమాలో నటించిన విషయం తెల్సిందే. ఆ సినిమాలో మరో హీరోయిన్ గా తమన్నా నటించడం వల్ల ఆండ్రియాకు దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు అనేది కొందరి అభిప్రాయం. అందుకే తెలుగు లో ఆండ్రియా కి ఎక్కువ ఆఫర్లు రాలేదని, దాంతో ఆమె తమిళంకే పరిమితం అయ్యిందని సినీ విశ్లేషకులు అంటూ ఉంటారు. తెలుగు లో ఆండ్రియా నటించకున్నా కూడా ఆమె నటించిన పలు సినిమాలు తెలుగు లో డబ్ అయ్యాయి. తడాఖా సినిమాతో మెప్పించలేక పోయినా కూడా హీరోయిన్ గా తమిళ సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరించింది. తెలుగు నుంచి ఒకటి రెండు ఆఫర్లు వచ్చినా కూడా సున్నితంగా వాటిని తిరస్కరించిందని సమాచారం. హీరోయిన్ గా ఏడాదికి మూడు నాలుగు సినిమాలకు మించి చేస్తున్న ఆండ్రియా సోషల్ మీడియాలో అంతకు మించి అన్నట్లుగా సందడి చేస్తూ ఉంటుంది. నెట్టింట ఈమె రెగ్యులర్ గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్ లో దాదాపుగా 3.5 మిలియన్ ల ఫాలోవర్స్ ను కలిగి ఉన్న ఆండ్రియా తాజాగా మరో అందమైన ఫోటోను షేర్ చేసింది. మెరూన్ కలర్ బ్లౌజ్ ధరించింది. చీరను విభిన్నంగా కట్టి ఆకట్టుకున్న ఆండ్రియా మరోసారి ఈ ఫోటోలతో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. నడుము అందం చూపిస్తూ థైస్ ను ఎక్స్ పోజ్ చేస్తున్న ఆండ్రియా ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ స్థాయిలో అందంగా ఉన్న ఆండ్రియాకు తెలుగు లో దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు, రావాల్సిన ఆఫర్లు రాలేదు అంటూ కొందరు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. తమిళ చిత్రం అన్నీయన్ లో కన్నుమ్ కన్నుమ్ నోకియా పాట పాడి ఇండస్ట్రీకి పరిచయం అయిన ఆండ్రియా తక్కువ సమయంలోనే పలు పాటలు పాడటంతో పాటు, నటిగా కూడా ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. హీరోయిన్ గా వరుస సినిమాలు చేసిన ఈ అమ్మడు తెలుగు, కన్నడ సినిమాల్లో కూడా నటించింది. ప్రస్తుతం కోలీవుడ్ లో ఈమె రెండు సినిమాల్లో నటిస్తోంది. ఆ రెండు సినిమాల షూటింగ్స్ వివిధ దశల్లో ఉన్నాయి. మరో రెండు మూడు చర్చల దశల్లో ఉన్నట్లు తెలుస్తోంది. నటిగా ఇండస్ట్రీలో అడుగు పెట్టి ఇన్నాళ్లు అయినా కూడా ఇంకా బిజీ బిజీగానే ఈ అమ్మడు సినిమాలు చేయడం విశేషం.

# డిసెంబర్ 20న "విడుదల 2"




దర్శకుడు వెట్రిమారన్ రూపొందించిన "విడుదల 1" థియేట్రికల్ గా ఘన విజయం సాధించినప్పటి నుంచి సెకండ్ పార్ట్ పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. "విడుదల 2" సినిమా రిలీజ్ కోసం సినీ ప్రియులు, ట్రేడ్ వర్గాలు చూస్తున్నాయి. ఆర్ఎస్ ఇన్ఫోటైన్మెంట్ బ్యానర్ పై ఎల్రెడ్ కుమార్ నిర్మాణంలో విజయ్ సేతుపతి, సూరి ప్రధాన పాత్రల్లో నటించిన "విడుదల 2" రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేశారు మేకర్స్. డిసెంబర్ 20న ఈ సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు ఈ రోజు ప్రకటించారు. "విడుదల" సినిమాతో చూస్తే మరింతగా ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా "విడుదల 2" సినిమాను తీర్చిదిద్దారు దర్శకుడు వెట్రిమారన్. మహారాజ మూవీ తర్వాత విజయ్ సేతుపతి నటించిన సినిమాగా "విడుదల 2"పై భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి. స్వరజ్ఞాని ఇళయరాజా సంగీతం "విడుదల 2" మూవీకి మరో ఆకర్షణ కానుంది. భవానీ శ్రీ, రాజీవ్ మీనన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, చేతన్, మంజు వారియర్, అనురాగ్ కశ్యప్ లాంటి ప్రతిభావంతమైన నటీనటులు "విడుదల 2"లో ప్రేక్షకుల్ని ఆకట్టుకోబోతున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.